


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 31 అక్టోబర్ 2025


## తుఫాన్ నష్టానికి
# పరిహారం అందేలా ప్రభుత్వం కృషి.....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
-పంట నష్టం అంచనాల తయారీకి ఆదేశాలు జారీ
-మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, సూర్య బ్యూరో అక్టోబర్ -30:**
మొంథా తుఫాన్ కారణంగా పేద ప్రజలు కోల్పోయిన ఇండ్లు, పశువులు, పంట, ఇతర నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, గురువారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన కాల్వ ఒడ్డు బ్రిడ్జ్, నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ లలో పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వాతావరణ శాఖ మొంథా తుఫాన్ పై సమాచారం అందించిన వెంటనే జిల్లా కలెక్టర్, యంత్రాంగంను అప్రమత్తం చేసి ముందస్తు చర్యలో భాగంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు తరలించడం జరిగిందని అన్నారు. రిలీఫ్ క్యాంపులో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన భోజన సౌకర్యాలు కల్పించామని అన్నారు. రాత్రి నిద్ర పోకుండా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదను ప్రతి అరగంటకు ఒకసారి మానిటర్ చేస్తూ జిల్లా యంత్రాంగం పని చేసిందని మంత్రి ప్రశంసించారు. మున్నేరు నది 26 అడుగుల ఎత్తులో ప్రవహించిందని, నెమ్మదిగా నీటి ప్రవాహం తగ్గుతుందని మంత్రి అన్నారు. మున్నేరు నది పరివాహక ప్రాంతంలో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడిన కలెక్టర్, పోలీసులకు, మున్సిపల్ కమీషనర్, ఇతర యంత్రాంగానికి మంత్రి అభినందనలు తెలియజేశారు.

మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను తయారు చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి తెలిపారు. జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పక్కా రిపోర్టు అధికారులు తయారు చేస్తారని మంత్రి తెలిపారు. తడిసిన ధాన్యం కూడా కొనుగోలు

2లో

## మున్నేరు లోతట్టు ప్రాంత
# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పునరావాస కేంద్రాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు
- మున్నేరు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ మరిన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో **1077, 9063211298** టోల్ ఫ్రీ నెంబర్
- కాల్వొడ్డు వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించి, నయాబజార్ స్కూల్ లోని పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2లో





## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి



2లో...



## క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ
# ప్రజలను ఆదుకోవాలి.....

-సీఎం రేవంత్ రెడ్డి
-తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు
-తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
-మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
-ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు
-24×7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
-మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ధాన్యం

2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం 31 అక్టోబర్ 2025

# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి.....

## –సీఎం రేవంత్ రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉదృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని, రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్‌మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా విద్యుత్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు డిస్కం అధికారులు తీసుకోవాలని, తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 33/11 కేవి సబ్ స్టేషన్, 33 కేవి, 11 కేవి లైన్లను ఇప్పటికే 75 శాతం వరకు మరమ్మత్తు చేసి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు అందుబాటులో ఉన్న నిధులు వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు అధికంగా అందుబాటులో పెట్టాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల అంచనాల కంటే రెట్టింపు వర్షాలు పడ్డాయని, రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్ళి పంట నష్టం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యం ఈ రోజే వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలో లెవల్ కల్వర్ట్ దగ్గర పోలీసు భద్రత ఏర్పాటు చేసి ప్రయాణాలు అడ్డుకోవాలని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట




చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు.

ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ సంబంధించి దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలను వీలైనంత మేరకు పునః ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న కాల్వలు, తెగిపోయిన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నష్టం అంచనాలను తయారు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరం పరిధిలో మున్నేరు నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో 90 కుటుంబాల పరిధిలో 227 సభ్యులను పునరావాస కేంద్రాలకు తరలించి అవసరమైన ఆహారం, పారిశుధ్యం, వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఆస్తి నష్టం, ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. తుపాన్ వల్ల 24 రోడ్లపై నీటి ప్రవాహం రావడం వల్ల రాకపోకలు నిలిపి వేసామని అన్నారు. జిల్లాలో ఉన్న చెరువులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సిపిఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం నగరంలోని వరద ముప్పు ప్రాంతాలను గురువారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ప్రజల భద్రత, రక్షణ కార్యక్రమాలు, సహాయక చర్యలపై అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని నదీ తీర ప్రాంతాలు, లోతట్టు బస్తీలు, డ్రెయినేజీ వ్యవస్థ, రోడ్డు పరిస్థితులు, జల నిల్వ ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు కట్టుబడి ఉందని, వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో స్పందించే కంట్రోల్ రూమ్‌లను మరింత చురుకుగా నిర్వహించాలని, బృందాలు రెడీనెస్‌లో ఉండాలని, ప్రమాద ప్రాంతాల్లో తగిన విధంగా హెచ్చరికలు, రక్షణ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవసరమైన చోట తక్షణ సాయం అందించేందుకు ఎన్డిఆర్ఎఫ్, మున్సిపల్, పోలీస్ విభాగాలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. వరద కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను పరామర్శిస్తూ, ప్రభుత్వం పూర్తిగా వారి పక్కన ఉందని పౌరులకు ధైర్యం చెప్పారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ , నగర మేయర్ పునుకొల్లు నీరజ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, యువజన నాయకులు తుమ్మల యుగంధర్ వివి పాలెం ముదిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పర్పస్ సంఘాల అధ్యక్షులు రావురి సైదుబాబు, తుపాకుల యల్లగుండ స్వామి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అధికారులు వెంటనే నివేదికలు సమర్పించి, అవసరమైన చోట పనులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

# తుఫాన్ నష్టానికి పరిహారం అందేలా ప్రభుత్వం కృషి.....

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**మొదటిపేజీ తరువాయి**





చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయిన నష్టపోయిన ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 11 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రస్తుత సీజన్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేస్తే భవిష్యత్తులో ఖమ్మం నగరానికి ఎటువంటి ప్రమాదం ఉండదని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ పూర్తి చేయడంలో ప్రజలు సహకారం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి దంసలాపురం వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.....

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మొంథా తుపాన్ ప్రభావం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తుపానుతో ఎగువ జిల్లాలో మున్నేరు పరీవాహకంలో భారీ వర్షాలు కురవడంతో మూడవ ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేరకు ఖమ్మం కాల్వొడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహాన్ని గురువారం, నగర మేయర్ పునకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయించి, ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయించి, పలు కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు వాహనాల్లో తరలించినట్లు తెలిపారు. నెమ్మదిగా పెరుగుతున్న మున్నేరు నీటిమట్టం ప్రవాహాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజల సహాయక చర్యలలో భాగంగా నయాబజార్ స్కూల్, నయాబజార్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు కల్పించిన వసతులు, భోజనం నాణ్యత, హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి సమకూర్చిన సౌకర్యాల పై ఆరాతీసారు. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తుపాన్ భారీ వర్షాలతో ఎగువ ప్రాంతంలో నుండి ఉధృతంగా వచ్చే వరదతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 25 అడుగుల మేర ప్రవహిస్తోందని, అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి ఆదేశించారు. వరద పెరిగినందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఖమ్మం అర్డీవో నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## – సిపిఐ( ఎం) ఆధ్వర్యంలో కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 30 :**

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్తుపల్లి మండల కాకర్లపల్లి గ్రామానికి చెందిన పేదలు సిపిఐ( ఎం) ఆధ్వర్యంలో గురువారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఐ( ఎం ) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఐ( ఎం ) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడారు. కాకర్లపల్లి గ్రామ సమీపంలో నిరుపయోగంగా ఉన్న పాత ఎన్టీఆర్ కాలువను సింగరేణి మట్టితో పూడ్పించి పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలన్నారు. గ్రామంలో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఐ (ఎం) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేక పర్యాయాలు వినతి పత్రాలు ఇచ్చిన నేటికి సమస్యను పరిష్కరించలేదన్నారు. బోడు కాలనీలో సి,సి రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న కోనేరు ( నీటి కుంట )ను ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పైన




తెలిపిన సమస్యలు పరిష్కారం కొరకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం అందించారు ఇందుకు గాను సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో ఎన్ఎస్పి బస్టాప్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సిపిఎం మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావ్, ఐద్వా డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, పార్టీ మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనందన్ రావు, కువారపు లక్ష్మణరావు, కావూరి వెంకటేశ్వరరావు, బెజవాడ లక్ష్మీనారాయణ, కిష్ట లక్ష్మి , రజియా, యాకుబ్ పాషా, వారాల కుమారి, కొనపాకుల కొనపా కుల రాజు, బొమ్మన బోయిన భాగ్యలక్ష్మి, ఎర్ర గొర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## –తెలంగాణ రైతు సంఘం డిమాండ్

**వైరా సూర్య ఆర్సి::**

వైరామొంథా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు,వరదలు ,ఈదురు గాలులు వల్ల ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని, ఉద్యాన పంటలు కూడా నష్టపోయాయని దెబ్బతిన్న పంటలను సర్వే జరిపి నష్టపరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు.గురువారం తుఫాన్ ప్రభావం తో దెబ్బతిన్న పంటలను తెలంగాణ రైతు సంఘం బృందం గండగలపాడు లో పంటలను పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ తూఫాన్ వలన వరి కోత సమయం లో క్రింద పడి మొకాలు లోతు వర్షం నీరు నిల్వ ఉండి మొలకలు వచ్చాయి అని అన్నారు కొన్ని పంటలు ఎందుకు పనికి రాకుండా పోయినాయి అన్నారు.నష్ట పరిహారాల నమోదులో స్వంత భూములు కలిగిన సాగు దారుల తోపాటు వాస్తవ సాగు దారులైన కౌలు రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వరి, పత్తి,కూరగాయల పంటలైన అరటి, బీరపాదులు, కాకరపాదులు, దొండపాదులు ఆకుకూరలతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టి ముందస్తుగా కౌలు చెల్లించి పంటలు పండించారని, చేతికొచ్చే సమయానికి తుఫాను ప్రభావం వల్ల రైతులను తీవ్రంగా నష్టపోయారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న అన్ని పంటలను సర్వే చేసి ఎకరానికి



ఆహార పంటలకు రూ. 50,000 వాణిజ్య పంటలకు రూ. 75000, ఉద్యాన పంటలకు రూ.లక్ష చొప్పున పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మండలంలో పంట ముప్పై మూడు శాతం దెబ్బతింటే మాత్రమే పంటల పరిహారం అందించే నిబంధనలు సడలించి గ్రామం, సర్వే నెంబర్ ఆధారంగా దెబ్బతిన్న పంట నమోదు చేసి పరిహారం అందించాలి అని కోరారు, సిసిఐ కొనుగోలు నిబంధనలు సడలించి రంగు మారిన పత్తిని, గుడ్డుపత్తిని, మరియు ధాన్యాన్ని, మొక్కజొన్న పంటలను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.నిలవ పంటలను కాపాడటానికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, గ్రామ అధ్యక్షులు చిత్తారు మురళి, కార్యదర్శి కామినేని రవి , పల్లె బోయిన కృష్ణ, కొండూరు సత్యనారాయణ, వడ్లమూడి మధు, కార్ణటి బాబురావు,జోన బోయిన వెంకయ్య నూతి పిచ్చయ్య, పల్లె బోయిన సరోజినీ, నూతి నారాయణ, చేబ్రోలు రాంబాబు పాల్గొన్నారు.

# పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు

## – ఏడిఏ డాక్టర్ శ్రీరమణి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మద్రిగూడెం గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికి గాలికుంటు వ్యాధి నివారణా టీకాల కార్యక్రమం నిర్వహించడమయినది.. ఈ కార్యక్రమాన్ని డా.శ్రీరమణి అసిస్టెంట్ డైరెక్టర్ ఖమ్మం ముచ్చర్ల పశు వైద్య శాఖ



అధికారి డాక్టర్ గోపికృష్ణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మరియు గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకైఉద్యమ బాట పట్టనున్న రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు

## –నవంబర్ 7న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా



**వైరా సూర్య ఆర్సి ::**

ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమ స్యల సాధనకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు నవంబర్ 7వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిరసన ధర్నాకు పూనుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు. గురువారంఅనగా 30-10-2025న ఉదయం వైరా మండల సంఘ కార్యాలయమైన పెన్షనర్ భవన్ నందు మండల కమిటీ సన్నాహక సమావేశం ఏర్పాటుచేయనైనది. మండల కమిటీ అధ్యక్షులు చల్లా కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాచర్ల జయశంకర్, ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు, సహ అధ్యక్షులు షేక్ వలిజాన్ మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మార్చి 2024 తర్వాత రిటైర్మెంట్ పొందిన విశ్రాంత ఉద్యోగులకు న్యాయబద్ధంగా, చట్టపరంగా చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలను ( రిటైర్మెంట్ బెనిఫిట్స్) నేటి వరకు ప్రభుత్వం విడుదల చేయలేదని, దాని కారణంగా ఎందరో విశ్రాంత ఉద్యోగులు ఆర్థికంగా మానసికంగా ఒత్తిడులు ఇబ్బందులు తట్టుకోలేక మరణించినవారు, ఇల్లువదిలి వెళ్ళిపోయినవారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగదు రహిత వైద్యం అమలుచేసి హెల్త్ కార్డులను వినియోగంలోకి తేవాలని, పెండింగ్లో ఉన్న మెడికల్ బిల్లుల నిధులను తక్షణమే విడుదల చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని, మూడేళ్లుగా మూలన పడి ఉన్న పిఆర్సి నివేదికను వెంటనే అమలు చేయాలని, 398 వేతనంతో నియామకం పొందిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని తదితర సమస్యల సాధనకై చలో హైదరాబాద్ నిరసన ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది. ఈ సమావేశంలో మండల కమిటీ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, సలహాదారులుటీవీ కృష్ణయ్య సూరి, మండల కమిటీ బాధ్యులు ఎన్ పెంటయ్య, సిహెచ్ఎస్ వి ప్రసాద్, జి సుబ్బయ్య, కే శారద, కే సరస్వతి, జీవీ కృష్ణారావు,ఎస్ ప్రసాద్, పి నరసింహారావు మరియు మండల కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు కే జగన్నాథరావు, ఎం వాసుదాసు, బి పంతులు, కొంగర నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ యూనియన్ (CITU) సిఐటీయు ఆధ్వర్యంలో బియ్యం వితరణ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 30) సింగరేణి కేంద్రంలోని అనారోగ్యంతో మరణించిన మసీదు ప్రాంత హమాలి రామారావు కుటుంబానికి సింగరేణి బజారు హమాలి యూనియన్ సిఐటీయు ఆధ్వర్యంలో మరణించిన రామారావు దశదినకర్మల నిమిత్తం 50 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా మేస్త్రి ఆరెల్లి శ్రీరాములు మాట్లాడుతూ.. హమాలీల హక్కులకై పోరాడటంలో రామారావు ముందు పీఠం ఉండే వారిని కొనియాడారు. హమాలీలకు సమగ్ర చట్టం చేయాలని ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి హమాలీల బతుకులకు భరోసా ఇయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయుడు తిరపయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమనాయకులకు పురిగడ్డ

**-ఉసిరికాయలపల్లి భూపోరాటాలకు ఉద్యమగడ్డ**

**-ఆదర్శవంతురాలు జమిలి..**

**-జమిలి సంస్మరణ సభలో తమ్మినేని..జాన్‌వెస్లీ**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 30)ఉద్యమ నాయకులను అందించిన పురిగడ్డ, భూపోరాటాల ఉద్యమగడ్డ ఉసిరికాయలపల్లి అని సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటీవల మృతి చెందిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి జమిలి సంస్మరణ సభ గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షత జరిగింది. జరిగింది.ఈ సభలో తమ్మినేని వీరభద్రం,సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీలు పాల్గని జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సీపీఐ(ఎం) నెరిపిన భూ పోరాటం ద్వారా భూస్వామి పర్సా కృష్ణారావుకు చెందిన 6 వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు.తర్వాత పోరాటాల పరిణామంలో భూస్వాములే దిగివచ్చి ఉదార స్వభావం చూపారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఉసిరికాయలపల్లి నుండి మూడ్ శోభన్ లాంటి నాయకత్వం వచ్చిందన్నారు.నిరుపేద కుటుంబమైనా తమ కుమారులు ఉన్నతంగా ఎదగాలని సమాజానికి సేవ చేయాలని జమిలి తపించడం గొప్ప విషయమన్నారు. సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ..మూడు శోభన్ లాంటి పోరాట వీరుడికి జన్మనిచ్చిన తల్లి మూడు జమ్లి అని, ఆమె స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలోకి తమ వారసులను పంపించాలని కోరారు. అంతకుముందు జమిలి కుటుంబ సభ్యులు మూడ్ శోభన్,మోహన్, రవి,కుమార్తె లలిత, అల్లు బాలును సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్,ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరావు, మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్,స్కైలాబ్ బాబు, శ్రీరాం నాయక్, అన్నవరపు కనకయ్య, మాచర్ల భారతి,బండి రమేష్,ఎస్టీఎఫ్ జాతీయ కన్వీనర్ చావా రవి, పిట్టల రవి,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం ,బంతు రాంబాబు,మాదినేని రమేష్,ఎర్రా శ్రీనివాసరావు,రేపాకుల శ్రీనివాస్,కొలగాని బ్రహ్మాచారి,అన్నవరపు సత్యనారాయణ,లిక్కి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు,మెరుగు రమణ,ఎస్‌వి నబి, నవీన్ రెడ్డి,బషీర్,భూక్య రమేష్,మండల కార్యదర్శి కె.నరేంద్ర, వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ డి. వెంకటేశ్వర్లు,కోటమైసమ్మ దేవస్థానం చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తేజ్యానాయక్,కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉఫాద్యక్షురాలు పగడాల మంజుల,నాయకులు దేవ్లా నాయక్, టీటీటీఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,టీడీపీ మండల అధ్యక్షులు పోలూరి రామారావు,నాయకులు కేసగాని రామ్మూర్తి, కేలోత్ రవి,ఆర్.మంగయ్య, కేసగాని ఉపేందర్, చందర్,సైదులు,కరపల్లి రాయమల్లు,ముక్కా సీతారాములు,కిరణ్, క్రిష్ణ, రమేష్, సురేష్, గోపాల్,అబ్బాస్ తదితరులు పాల్గని నివాళులు అర్పించారు.





# తుఫాన్ బాధిత రైతులకు భరోసా ఇవ్వాలి..

**-రైతుల పంట నష్టంపై స్పందించని కేంద్ర, రాష్ట్రాలు**

**-రూ.50వేలు పరిహారం అందించాలి**

**- సీపీఐ(ఎం)తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**







సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 30)మండలంలోని మొంథా తుఫాన్ తో రైతుల పంటలు చేతికి వచ్చిన తుడిచిపెట్టకపోయిందని, మొంథా తుఫాన్ బాధిత రైతులకు కేంద్ర, రాష్ట్రాలు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పంటలను జాన్‌వెస్లీ నాయకత్వంలో సీపీఐ(ఎం)బృందం పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. తెలంగాణలో 10 జిల్లాలో తుఫాన్‌తో పంటలు తీవ్ర నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు,వర్షానికి పంట పోలాలు నీటిలో మునగటం,నేలవారటం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీతకు వచ్చిన పత్తి పంట చేనులోనే వర్షానికి తడిసి ముద్దైందన్నారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్‌తో రైతులు అతులాకుతలం అవుతున్న కేంద్ర,రాష్ట్ర పాలకులు నేటికి స్పందించక పోవటంతో విచారకమన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేధిక పంపాలన్నారు. కేంద్రం ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం కొనుగోలు చేసి రైతు మనోధైర్యం చెడకుండా చూడాలన్నారు.తుఫాన్ నష్టంపై సరిగా స్పందించకుంటే బాధితులతోపాటు , రైతులను సమీకరించి అందోళనకు దిగుతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావురాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్,రమావత్ శ్రీరాంనాయక్, స్కైలాబ్‌బాబు,ఎర్ర శ్రీనివాసరావు,మెరుగు రమణ, నవీన్‌రెడ్డి, మండల కార్యదర్శి కే.నరేంద్ర,నాయకులు కరకపల్లి రాయమల్లు, రావూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డీ .పుల్లయ్య గారు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు, ఖమ్మం కొంగర వెంకటేశ్వరరావు గారు కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి అధిక వర్షాలకు పంటల పరిస్థితిని సమీక్షించి, పరిశీలన చేసినారు. ఇందులో భాగంగా కామేపల్లి గ్రామంలో కామేపల్లి వాగు దగ్గర మునిగిపోయిన వరి పంట పంటను పరిశీల చేసి రైతులకు పలు సూచనలు చేసినారు . ప్రస్తుతం కామేపల్లి మండలంలో వరి పంట పొట్ట దశ నుంచి సుంకు దశ, పాలు పోసుకునే దశలో ఉన్నది.

పొలం నుండి మురుగునీటిని త్వరగా బయటకు తీసివేయాలి పంట కోతలు ఉన్నట్లయితే పడిపోయిన పంటను జడలు కట్టడం ద్వారా నిటారుగా ఉంచి మరియు మొలకెత్తడాన్ని నివారించుటకు గాను 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి .పంట కోసిన తర్వాత అధిక వర్షాలు వచ్చినట్లయితే నీటిని తీసేసి కోసిన పనులను ఆరబెట్టి 5 శాతం సాధారణ ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి తర్వాత అదును చూసి నూర్పిడి చేసుకోవాలని సూచించినారు . భారీ వర్షాలు కూసే అవకాశం ఉన్న రోజులలో పంట పొలాల్లో ముందుగా మందులను పిచికారీ చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలనీ సూచించారు. ప్రస్తుతము వాతావరణ పరిస్థితులలో అగ్గి తెగులు మరియు మెడ విరుపు నివారణకు 1.5 మిల్లీలీటర్లు ఐసో ప్రోలేన్ లేదా 2.5 మీ.ల్లీ ట్రైసైక్లోజోల్ ం మామకో జబ్ పిచికారి చేసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, కమేపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పి .వేదిత, కామేపల్లి ప్రాథమిక సహకార సంఘం సీఈవో గాదె నాగయ్య ,రైతులు అజ్మీర రాందాస్ కోర్ర రాములు అజ్మీరా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ మన అందరి సంయుక్త బాధ్యత

**- అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన**

**-డిపో మేనేజర్ ఊటుకూరి సునీత.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





విజిలెన్స్ అనేది మన అందరి సంయుక్త బాధ్యత అని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి .సునీత అన్నారు. ఆర్టీసీ విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ మరియు ఎండి ఆదేశానుసారం గురువారం సత్తుపల్లి బస్టాండ్ నందు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజిలెన్స్ అవగాహనవారము సందర్భంగా ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులందరూ కలిసి విజిలెన్స్ అనే ధర్మాన్ని నిలబెట్టదామని సందర్భంగా ఉద్యోగులకు సూచించారు ఈనెల 27వ తేదీ నుండి నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారము జరుగుతుందని ప్రతి ఒక్కరూ విజిలెన్స్ మనందరి బాధ్యతగా గుర్తెరిగి నడుచుకోవాలని అన్నారు . ఈ విధంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ఉద్యోగులకు సూచించారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత తో పాటు అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితీ, సత్తుపల్లి డిపో ఆర్ టీ సి హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్స్, గ్యారేజీ సిబ్బంది, ఏడీసీలు, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మ వాగులో కొట్టుకుపోయిన డీసీఎం వ్యాన్ గుర్తింపు

### -ఎన్ డి ఆర్ బృందంతో గాలింపు
### -పర్యవేక్షణ చేసిన తాసిల్దార్ నారపోగు అరుణ సిఐ వెంకటప్రసాద్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని అంజనాపురం సమీపంలో గల నిమ్మ వాగు లో బుధవారం ఉదయం కొట్టుకుపోయిన డీసీఎం వ్యానును గురువారం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం గుర్తించింది. మొంథా తుఫాన్ వల్ల వాగులు వంకలు పొంగిపొర్లి ఒకవైపు పంట నష్టంతో పాటు రవాణా స్తంభింపజేసిన విషయం అందరికీ విధాతమే. ఈ నేపథ్యంలోనే అశ్వరావుపేట చెందిన ఆరేపల్లి మురళి అనే వ్యక్తి డిసిఎం వ్యానును ఖమ్మం నుండి పల్లిపాడు మీదుగా జూలూరుపాడు వెళుతున్న క్రమంలో అంజనాపురం సమీపంలో ఉన్న నిమ్మవాగు ఉద్రిత పెరిగిన డ్రైవర్ మురళి అజాగ్రత్తతో వాగును దాటిచ్చేందుకు ప్రయత్నం చేసి వరద ప్రవాహనికి డీసీఎం వ్యాను తో సహా కొట్టుకుపోయినాడు. ఈ నేపథ్యంలో ఉన్నత అధికారులు సూచన మేరకు రవాణాన్ని రెండ్రోజులుగా నిలిపివేశారు. గురువారం ఉదయం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం 20మంది టీం కమాండర్ ఇన్స్పెక్టర్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో 2 రబ్బర్ బోట్లు ద్వారా గల్లంతైన డీసీఎం ఆచూకీ కోసం నిమ్మ వాగులోకి వెళ్లారు. ఉన్నత అధికారుల సూచనతో స్థానిక తాసిల్దార్ నారపోగు అరుణ,వైరా సీఐ వెంకటప్రసాద్, ఎంపీడీవో జి వర్ష,కొనిజర్ల ఎస్సై సురాజ్ దగ్గరుండి సంఘటన స్థలాన్ని పర్యవేక్షించారు. ఎన్ డి ఆర్ ఎఫ్ రెండు రబ్బర్ బోట్ల సహాయంతో గాలిస్తుండగా మాగ్నెట్ అయస్కాంతం ద్వారా డిసిఎం వ్యాను బిడ్జి 200మీటర్ల సమీపంలో గుర్తించారు. ఆక్సిజన్ అమర్చుకుని నీళ్ళలోకి దిగి బయటకు తీసేందుకు ప్రయత్నించిన నీటి ప్రవాహం ఉదృతం వల్ల సాధ్యపడకపోవడంతో ఖమ్మం నుండి క్రెన్ లను తెప్పించి రాత్రి 7 గంటల వరకు ప్రయత్నించిన సాధ్యపడకపోవడంతో అక్కడనుండి ఎను తిరిగారు. రెండు రోజులుగా నీటిలోనే మునిగి ఉన్న తన బంధువు మురళి లభ్యం కోసం పడిగాపులు కాసిన ఫలితం లేకపోవడంతో తన కుటుంబ సభ్యులు ఒకంత నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోయారు. బయటికి తీసే డిసెంబర్ వ్యాను కోసం అందులో ఉన్న డ్రైవర్ మురళిని చూసేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా సంఘటన స్థలము వద్దకు చేరుకున్నారు. సంఘటన






జరిగిన రోజు నుండి గురువారం రాత్రి వరకు రెవెన్యూ అధికారులు అర్ ఐ లు రమేష్,రవికుమార్, జి పి ఓ లు,పోలీసు సిబ్బంది అక్కడే ఉండి ప్రజలకు తగు సూచనలు చేసి నిమ్మ వాగు దగ్గరకు ఎవరు రాకుండా, వాహనాలు రాక పొలాలను నిలిపి వేశారు.









# పోలీసులకు ప్రజల సహకారం అవసరం

- బెటాలియన్ అదనపు దళాధిపతి అంజయ్య.
- బెటాలియన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం.
- ఆయుధాల గురించి విద్యార్థులకు అవగాహన.






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
నేరాల నియంత్రణలో, శాంతి భద్రతల పరిరక్షణలో,సంఘవిద్రోహ శక్తుల ఆట కట్టించడంలో, తమ రక్తాన్ని చిందించి, ప్రాణాలను ప్రాణంగా పెట్టి అసువులు బాసిన అమర పోలీసులకు గురువారం గంగారం 15వ పోలీసు బెటాలియన్ లో ఘనంగా నివాళులు అర్పించారు. బెటాలియన్ అదనపు దళాధిపతి అంజయ్య అధ్యక్షతన జరిగిన " ఓపెన్ హౌస్ "కార్యక్రమంలో సహాయ దళాధిపతులు శ్రీధర్ రాజా, రంగారెడ్డి, ఇతర పోలీసు అధికారులు, విశ్వశాంతి విద్యాలయం, డిఏవి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. భారత్– చైనా సరిహద్దుల్లో 16 వేల అడుగుల ఎత్తులో మంచు పర్వతాల మధ్య హాట్ స్ప్రిన్ ప్రాంతంలో భారత భూభాగం ఆక్రమణకు వచ్చిన చైనా సైనికులతో పోరాడి 1959 అక్టోబర్ 21న అసువులు బాసిన మన అమర పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు దళాధిపతి అంజయ్య మాట్లాడుతూ పగలనకా, రాత్రనకా ఎండనక ,వాననక , అలసటను లెక్కచేయక పోలీసులుచేస్తున్న కృషి ప్రశంసనీయమని అభినందించారు.సహాయ దళాధిపతులు శ్రీధర్ రాజా ,రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతలు ప్రతిష్టంగా ఉంటేనే దేశాభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి సాధ్యమన్నారు. ఇంతటి ఘన కీర్తి కలిగిన పోలీస్ శాఖకు అండగా నిలవాల్సిన బాధ్యత దేశంలో ప్రతి పౌరునిపై ఉందని అభిప్రాయపడ్డారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చినా , న్యాయం జరగాలన్న, రక్షణ కావాలన్నా మనం మొదటగా ఆశ్రయించే పోలీసులకు సహకరించాలని కోరారు. ఉగ్రవాదం అరికట్టడం లో , శాంతి భద్రతలు కాపాడటంలో, టెర్రరిజం మట్టు పెట్టడంలో తెలంగాణ పోలీస్ దేశానికి ఆదర్శం కావడం మన గర్వ కారణం అన్నారు. అనంతరం జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసు ఉపయోగించే వివిధ రకాల తుపాకులు వాటి తయారీ, వాటి పనితీరు గురించి విద్యార్థులకు వివరించారు.

# వర్షం తగ్గింది కానీ వరద తగ్గలేదు..!







**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం అర్బన్– రూరల్ మండలాల మధ్య ఉన్న మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఎగువ జిల్లాలైన మహబూబాబాద్ జిల్లాలో బుధవారం కురిసిన భారీ వర్షాలకు వరద నీరు వచ్చి మున్నేరులో చేరుతుండటంతో క్రమక్రమంగా పెరిగింది. గురువారం నాడు వర్షం తగ్గిన వరద మాత్రం నిలకడగా ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళున్నారు. ఉదయం 12 గంటల వరకు 23 అడుగుల వరకు ఉన్న మున్నేరు మధ్యాహ్నం నుంచి 25 అడుగులు మార్కు దాటింది. అదే ప్రవాహం సాయంత్రం వరకు కూడా నిలకడగా కొనసాగుతుంది. ఖమ్మం రూరల్ మండలంలోని కె.బీ ఆర్ నగర్ కాలనీలో నాలుగు లైన్లో వరకు వరద నీరు వచ్చి చేరడంతో మున్సిపల్ కమిషనర్ ఆల శ్రీనివాస్ రెడ్డి ప్రజలను మొత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.అదే విధంగా రాజీవ్ గృహకల్ప కాలనీలో 17 కుటుంబాలను కేంద్రాలకు తరలించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు, అధికారులు ముంపు ప్రాంతాలైన బొక్కల గడ్డ, మోతి నగర్ ప్రాంతాల ప్రజలను ప్రత్యేక వాహనాల్లో పునరావాస కేంద్రాలకు తరలించారు. అర్ధరాత్రి వేళ ప్రజలు బిక్కుబిక్కుమంటూ కట్టుబట్టలతో బయటకు వెళ్ళిపోయారు. ఖమ్మం రూరల్ మండలంలోని జలగం నగర్, కె.వి.ఆర్ నగర్, రాజీవ్ గృహకల్ప, కరుణగిరి ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లోని పలువురు తమ విలువైన వస్తువులను సర్దుకుని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళుతున్నారు. గురువారం తెల్లవారే సరికి మున్నూరు ఉగ్రరూపం దాల్చి 25 అడుగులకు చేరింది. ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, తాసిల్దార్ రాంప్రసాద్, సీఐ ఎం రాజులు మున్నేరు ఉధృతిని పరిశీలిస్తున్నారు.

# అజాత శత్రువు, అపర చాణక్యుడు లెజెండరీ లీడర్... బెల్లం శ్రీనన్న పుట్టినరోజు వేడుకలు

- బెల్లం శ్రీను రాజకీయ అజాత శత్రువు, పార్టీలకి అతీతంగా అన్ని పార్టీల నాయకులతో సన్నిహిత సంబంధాలు
-ఆయనకు మన తన అనే భేదం లేకుండా అందరిని సమానంగా చూసే స్వభావం





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల ప్రజలు ఆయన్ని ఆప్యాయంగా" శీనన్న" అని పిలుచుకుంటారు. అదే పేరుతో అయిన రాజకీయంగా ప్రసిద్ధి చెందాడు. రాజకీయాలలో గెలుపు, ఓటముల పట్ల ఏనాడు ఆసక్తి కనబరచలేదు. గెలిస్తే ఆనందపడటం, ఓడితే డీల పడటం ఆయనకు తెలియదు. తామరాకుపై నీటి బొట్టులా పదవుల కోసం ఏనాడు పాకులాడలేదు, ఆరాటపడి పైరవీలు చేయలేదు. అలా అని ఇస్తే వద్దనలేదు ఏ రాజకీయ పదవి అయినా ఆయనకు అలంకార ప్రాయం, దానిలో వచ్చే సౌకర్యాలు పట్ల ఆసక్తి కనబరిచేవాడు కాదు. తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా బెల్లం శ్రీనన్న జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని పార్టీ బలోపేతం కోసం భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు. శ్రీనన్న పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఊరూవాడా కేకులు కట్ చేసి తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సామాజిక మాధ్యమాలలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. దీంతో 'హ్యాపీబర్త్? డే ఫ్యూచర్ లీడర్ "హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. పుట్టినరోజు వేడుకలనుహాజరు అయిన శ్రీనన్న, తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్ లొ కేక్ కట్ చేసి అభిమానులతో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామంలో నిర్వహించిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొని అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటంతో ర్యాలీ చేశారు. శ్రీనన్న జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో ని ప్రభుత్వాసుపత్రి లో పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయంలో పార్టీ నేతలు శ్రీనన్న పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయురారోగ్యాలతో అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకు న్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ . బెల్లం శ్రీధర్,చింతలపూడి రామారావు, బెల్లం విజయ్, నల్లమల్ల నిరణ్ కుమార్, గద్దల సుధాకర్ ,షేక్.కరీం.ఉడుగు కొండల్ రావు.ఉడుగు ఉపేందర్. గడ్డికొప్పుల రాజు. నల్లబెల్లి లింగన్న. షేక్.నజీర్.ఖాదర్ బాబు, బెల్లం శ్రీధర్ గోవింద ఉప్పలయ్య,గుంతేటి వెంకటేశ్వర్లు, గుండమల్ల మోహన్ రావు, గుంతేటి వీరబాబు, యలకొండ శ్రీనివాసరావు,షేక్ ఇస్మాయిల్ గుండేటి వీరబాబు ఎలకొండ శీను తదితరులు పాల్గొన్నారు

# రూరల్‌లో బంద్ విజయవంతం...




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం రూరల్ పెండింగ్ స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది.ఈ సందర్భంగా మండలంలోని శ్రీ చైతన్య,జేఎన్టీయూ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల,అనిబీసెంట్ బీఈడీ కళాశాల,ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాల వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పోసుకుల సుధాకర్ మాట్లాడుతూ... పెండింగ్ స్కాలర్షిప్స్,రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి భవనాన్ని ముట్టడి చేస్తామన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించినట్లు చరి త్రలో లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కార్యదర్శి గాదే వరుణ్ కుమార్, అధ్యక్షుడు శీలం ఉమేష్, డివిజన్ నాయకులు నవదీప్, రాజేష్,ఖాసీం, ప్రవీణ్,మధు,సానియా మీర్జా,వైష్ణవి,ఉష తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
నంద్యాల జిల్లా డోన్ వాస్తవ్యులు కీర్తిశేషులు కనకరాజు ( టీచర్ ) ఐదవ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి సుజాత, కుమారులు బంటి, బన్నీ ల సహకారంతో ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి సుజాత, బంటి, బన్నీ లకి ప్రత్యేక ధన్యవాదాలు క్రీ. శే. కనకరాజు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.

# తుఫాన్ వల్ల పంట నష్టం జరిగిన రైతన్నకి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

**– సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరావు డిమాండ్**

**వైరా సూర్య ఆర్సిః**

దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించాలి ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం అందించాలి. తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు వైరా మండలంలో పరిధిలో పండించిన ప్రతి వరి,మిరప పంటలకు అపార నష్టం జరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు డివిజన్ నాయకులు తోట నాగేశ్వరావు ప్రభుత్వాన్ని కోరారు. వైరారూరల్ మండల సిపిఎం పార్టీ బృందం మండలంలో వివిధ గ్రామాలను సందర్శించి తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పెసర మినుము ప్రతి పంటలకు నష్టం జరిగిందని అన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా, ఇప్పటికే వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు, తుఫాన్ వల్ల పంటలకు మరింత నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అధిక పెట్టుబడులు పెట్టిన రైతులు పంటలు చేతికొచ్చే సమయానికి తుఫాను వల్ల పంటలు నీటి పాలు అయ్యేసరికి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని అన్నారు. ఇట్టి పరిస్థితుల వల్ల ఓలుకోని స్థితికి నెట్టవేయబడ్డారని ఆవేదన వెలబుచ్చారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులను పంపించి నష్టం జరిగిన పంటలను పరిశీలించి నష్ట పరిహారం రైతులకు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతులను సమీకరించి



నష్టపరిహారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఉద్యమించాల్సి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బృందంలో వైరా రూరల్ మండల కమిటీ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, చిత్తూరు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, రైతు నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు, కంచర్ల సురేష్, సాధినేని వెంకటేశ్వరరావు, బి మురళి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**–సీపీఎం,ఏఐకేయస్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ ఇటీవల కురిసిన వర్షాల వల్ల,మెంథా తుఫాన్ వల్ల నష్టపోయిన పత్తి,వరి,మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల నాయకులు పొన్నం వెంకట రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులను ఆదుకోవాలని కోరుతూ ఏఐకేఎస్,సీపీఎం ఆధ్వర్యంలో గురువారం కాచిరాజు గూడెం రైతు వేదిక వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటరమణ మాట్లాడుతూ...వర్షానికి తడిచిన పత్తి పంటను తేమ శాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ ఇప్పటికే వరి కోతలై కల్లాలలో తడిసిన వడ్లను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఖమ్మం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి నష్టపోయిన రైతుల పంట రుణాలు మాఫి చేయాలని,ఈ సంవత్సరం రైతులు తీసుకున్న పంట రుణాలపై వడ్డీ మాఫీ చేయాలని డిమాండ్



చేశారు.పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏఈవో నజ్మాకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఎస్కె.సైదులు ,ఏలూరు నాగేశ్వరావు,సీపీఎం శాఖ కార్యదర్శి పొన్నం భాస్కర్ రావు,నాయకులు యల్దీ శ్రీరాములు,పొన్నం మురళి,కారుమంచి గురవయ్య,యల్దీ వెంకటరమణ,నాగబ్రాహ్మాచారి,జిల్లెల్ల వెంకటేశ్వర్లు, అనుముల వంశీ,బానోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేరుపల్లి గ్రామ నివాసి పురుగుమందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 30)పేరుపల్లి గ్రామ వాసి కుటుంబ తగాదాల నేపధ్యంలో బుధవారం పురుగుమందు త్రాగిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం పేరుపల్లిలో చోటు చేసుకుంది. పేరుపల్లికి చెందిన ఘనపారపు కోటేశ్వం రావు(40) బుధవారం ఖమ్మం వెళ్లాడు. అక్కడ కుటుంబ తగాదాల విషయమై మనస్థాపానికి గురైన కోటేశ్వ రరావు పురుగుమందు త్రాగి విషయం కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అక్కడి వారిని అప్రమత్తం చేయగా వారు కోటేశ్వరరావు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈవిషయమై ఖమ్మం పోలీస్ స్టేషన్ లో కేసు నమోద్కెంది. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# ఆర్ పి వి అధ్యక్షులు అక్బర్ సాహెబ్‌కు మాతృవియోగం..

**–అక్బర్ ను పరామర్శించిన ఆర్ పి వి ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ.**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ పాండురంగాపురం 2 శాఖ అధ్యక్షులు షేక్ అక్బర్ సాహెబ్ మాతృమూర్తి బీజాన్ బి అనారోగ్యంతో పరమపదించారు. మరణ వార్త సమాచారం తెలుసుకున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్, జాతియ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ గురువారం ఉదయం పాండురంగాపురం లోని అక్బర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు గత 2 నెలలగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన అక్బర్ సాహెబ్ తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఆయనను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో జర్నలిస్ట్ జానిపాషా, ఆర్ పి వి అర్బన్ మండల అధ్యక్షులు మాజీ సదర్ అఫ్జల్ మియా, పాండురంగాపురం మస్జిద్ ఏ ఖుబా సదర్, ఆర్ పి వి గౌరవ సలహాదారులు ఎండి ఫయాజ్, సీనియర్ నాయకులు బిఎస్ఎన్ఎల్ సలీం భాయ్, ఆర్ పీవీ అధ్యక్షులు కరాటే ఖాసీం భాయ్, పాండురంగాపురం మస్జిద్ ఏ ఫర్హాన్ సదర్, ఆర్పివి గౌరవాధ్యక్షులు యాసిన్, మాజీ సదర్ మొహమ్మద్, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, పాల్గొన్నారు.

# పత్తికి మద్దతు ధర కింటాకి 15000 ఇవ్వాలి.. ఎస్కె ఖాసిం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పత్తికి క్వింటాకు 15000 రూపాయలు చొప్పున మద్దతు ధర ఇవ్వాలని రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అధిక వర్షాలు తో పాటు తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి, మొంథా తుఫాన్పంట చేతికొచ్చిన వరి పంట ను గురువారం ఆయన అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల వరి పంటలు నేలకొరిగాయని డ్యామేజ్ ఐన పంటలను సర్వే చేసి, పంట నష్టపరిహారం రైతులకు అందించి ఆదుకోవాలన్నారు .ఆంక్షలు లేకుండా సిసిఐ కేంద్రాల కొనుగోలు చేసే పత్తిని తేమ శాతంను 12 శాతం నుండి 20 శాతం వరకు పెంచి కొనుగోలు చేయాలి కోరారు. తీగల బంజర సాలె బంజర గుబ్బగుర్తి పెద్ద రాంపురం రామచంద్రాపురం అంజనాపురం గద్దలగూడెం ఉప్పలచిలక తదితర గ్రామాలలో పంటలను పరిశీలించి పై విధంగా డిమాండ్ చేస్తు గత ఏడాదిలో సన్న వడ్లకు బోనస్ ఇంకా ఇవ్వాల్సి ఉందని వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని బోనస్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం కొనిజర్ల మండల అధ్యక్షులు చల్ల ఉపేందర్.రైతులు గాలి నాగేశ్వరావు. రాయల సతీష్.తావు తదితరులు పాల్గొన్నారు

# త్వరలోనే అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తాం

**– పాత్రికేయుల సమావేశంలో అండర్ డ్రైనేజీ ఏజెన్సీ నిర్వాహకులు వినీత్ రెడ్డి**



**మధిర, సూర్య మేజర్ న్యూస్**

వర్షాలు తగ్గిన వెంటనే అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని ఏజెన్సీ నిర్వాహకులు వినీత్ రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు మధ్యలో మాన్ హొూల్ వద్ద ఏర్పడిన గుంతలను వెంటనే పూడుస్తామన్నారు రెండు నెలలు గా ఏడతెరిపి లేకుండా వర్షాలు కురవటం వల్లే కొంత జాప్యం జరిగిందిని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కమిషనర్ సంపత్ కుమార్, తహసిల్దార్ రాంబాబు డిఈ నరేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

# బట్టిపట్టే చదువుకు స్వస్తి పలికి స్కిల్స్ పెరిగేలా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-నెల రోజుల పాటు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు**

**-1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు**

**-ఖమ్మం ఎన్ఎస్పీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రతి విద్యార్థి బట్టిపట్టి చదివే విధానాన్నికి స్వస్తి పలికి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మెరుగుపర్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం నగరం ఎన్ఎస్పీ రోడ్ లోని ఎన్ఎస్పీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లలో మధ్యాహ్నం 3.00 గంటల నుండి 4.00 గంటల వరకు నిర్వహించే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగు విద్యా భోదనను గమనించారు. రెండు, మూడవ తరగతి గదిలో విద్యార్థులను ఎలావున్నాయి రైమ్స్ అని అడిగారు. బోర్డు పై అక్షరాలను వ్రాసి వాటియొక్క ఉచ్చారణ ను విద్యార్ధులను అడిగి కలెక్టర్ సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు. 30 రోజుల పాటు ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు.ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఆవరణంలో పందుల విహారం

**-నిలువరించని బహిరంగ మూత్ర విసర్జన**

**-నామమాత్రంగా హెచ్చరిక బోర్డులు**

**-ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
విఎం బంజర్ బస్టాండ్ లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ఆవరణంలో పందులు గుంపులుగా తిరగడంతో ప్రయాణికులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం బస్ స్టాండ్ ఆవరణంలో సిమెంటు బల్లలు వేసి శుభ్రం చేశారు. బస్ స్టాండ్ ఆవరణంలో ప్రయాణికులు బహిరంగ మూత్ర విసర్జన నివారించేందుకు ముళ్ల కంచెను వేసారు. బహిరంగ మూత్ర విసర్జన నివారణకు మూత్రము చేయరాదు చేసిన వారికి 200 రూపాయల జరిమానా అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయినా ఇవేవీ పట్టించుకోకుండా ప్రయాణికులు బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్నారు. హెచ్చరిక బోర్డులు నామమాత్రంగా నిలిచాయి. ఒకపక్క గుంపులు గుంపులుగా పందులు రావడం, మరో పక్క మూత్ర విసర్జనతో దుర్వాసనతో దోమల తాకిడికి ప్రయాణికులు ఇబ్బంది గురవుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచ్ లు నిరుపయోగంగా మారాయి. పందులు తిరుగుతున్నా, బహిరంగ మూత్ర విసర్జన జరుగుతున్నా ఆర్టీసీ సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరించడం ప్రయాణికులు ఆశ్చర్యం చెందుతున్నారు. అంతే కాకుండా స్టాండ్ ఆవరణంలో ఆకతాయిలు అసాంఘిక చర్యలకు, పాల్పడుతూ అశ్లీలంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు అసహనానికి గురవుత న్నారు. ఈ వ్యవహారాలపై ఆర్టీసీ అధికారులు దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎంపీ వద్దిరాజు యూసఫ్ గూడ డివిజన్ ప్రగతినగర్‌లో విస్తృత ప్రచారం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పార్టీ అభ్యర్థి సునీత విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూసఫ్ గూడ డివిజన్ లో విస్తృత ప్రచారం చేశారు. ప్రగతినగర్ లోని సాయిరాం మనోహర్ అపార్టుమెంటులో గురువారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర ప్రతి అంతస్తు ఎక్కి"డోర్ టూ డోర్"వెళ్లి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా ఓటర్ల నుంచి సానుకూల స్పందన వ్యక్తమయింది, ఎంపీ రవిచంద్ర ను అపార్టుమెంట్ వాసులు శాలువాలతో సత్కరించారు.ప్రచారంలో ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్, పవన్ రెడ్డిలతో పాటు వివిధ పోలింగ్ స్టేషన్ల ఇంఛార్జీలు పాల్గొన్నారు.

# తుఫాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మొంథా తుఫాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలలో చురుగ్గా పాల్గొనేందుకు ప్రతి మండలానికి కొంత మంది ఆపద మిత్రలను ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణ గతంలో అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 300 మంది యువతకు ఆపదమిత్ర లుగా ఎంపిక చేసి, శిక్షణ ఇచ్చామన్నారు.ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో గల లోతట్టు ప్రాంతాలైన సారధి నగర్, బొక్కల గడ్డ, అగ్రహారం కాలనీ, వెంకటేశ్వర నగర్, పద్మావతి కాలనీలలో మొంథా తుఫాన్ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రలు బుధ, గురువారాల్లో మున్నేరు లోతట్టు ప్రాంతాల ప్రజలను చైతన్య పరుస్తూ పునరావాస కేంద్రాలకు తరలించుటలో పూర్తిగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు.ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ, జిల్లా అధికారులతో సహాయక చర్యలలో చాలా చురుగ్గా పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.

# విజయ భాస్కరరెడ్డికి నివాళులు:శెట్టి




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
టేకులపల్లి ఆంధ్ర బ్యాంకు ఛైర్మన్ బీరెడ్డి నాగ చంద్రా రెడ్డి సోదరుడు విజయభాస్కరరెడ్డి అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. నేటిరోజు వారి దశ దిన కర్మ 15 డివిజన్ వారి నివాసం నందు జరిగింది..విజయ్ భాస్కర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు..

## ఓరుగంటి నగర్‌లో విరాళాల సేకరణ



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల ఓరుగంటి నగర్ లో అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ గురువారం చేపట్టారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ పార్టీ 100 వసంతాల వేడుకలో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి వెంపటి సురేందర్ సిపిఐ మండల సమితి సభ్యులు నాయకులు దండి రంగారావు, మామిడి శంకర్ రెడ్డి, వెన్నం భాస్కర్, రాయల అప్పయ్య, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గుంత పూడ్చివేత





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు చౌరస్తాలో గల ఖమ్మం సూర్యాపేట రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలను అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురు వారం పూడ్చివేశారు. నెలలుగా ఈ సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ నాయకులు దండి రంగారావు సిమెంట్, కంకర్ను మిక్స్ చేపించి ట్రాక్టర్ ద్వారా గుంతలపై పోపించారు. అలాగే స్వయంగా పారపట్టి ఆ గోతులను యువజన సంఘం సభ్యుల సహకారంతో పూడ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ రెబ్బగొండ్ల గోపి, యువజన సంఘం సభ్యులు చింతల ఉదయ్ , బన్నీ పాల్గొన్నారు.

## 'మొంథా' ఎఫెక్ట్..!

## రైతులు అతలాకుతలం

**–కామేపల్లి మండలానికి అపార నష్టం!**

**–చేపల వేటకు వెళ్లి వ్యక్తిగల్లంతు.**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావం వలన బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడుతుంది. మండలాల్లో ప్రధాన పంటలైన వరి, పత్తి, మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పాలి. ఆరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కారణంగా నీట మునగడంతో రైతులు గోస అంత ఇంత కాదని చెప్పాలి. ఈసారి తుఫాన్ చాలా వేగంగా వహించి, రైతులను పెద్ద మొత్తంలో ఊబిలోకి నెట్టింది. బుధవారం నుంచి సాంత్వన లేని భారీ తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసి జనం జీవితాలను దెబ్బతీస్తూ పల్లె ప్రాంతాల్లో విస్తృతంగా పంట పొలాలను నాశనం చేసింది. వరి, పత్తి, మిరప పంటలు గాలి తుఫానుతో పాటు వర్షం ముప్పుతో కింద పడిపోవడం వలన రైతులకు పెద్ద ఆర్థిక నష్టం వాటిల్లింది.

## సింగరేణి మండలంలో మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన పత్తి మిర్చి వరి మొక్కజొన్న రైతాంగాన్ని ఆదుకోవాలి..

**-రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ఎంఎస్ పి గిట్టుబాటు ధర చెల్లించాలి.. కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్..**








**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి అక్టోబర్ 30) మండలంలోని మొంథా తుఫాన్ గత మూడు రోజులుగా ఈదురు గాలులతో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని 41గ్రామపంచాయతీలలో వేలాది ఎకరాలలో రైతులు ఎంతో వ్యయ ప్రాయాసాలకు ఓర్చి రైతులు సాగు చేసినటువంటి పత్తి వరి మిర్చి మొక్కజొన్న తదితర చేతికి వచ్చినటువంటి పంటలు వేలాది ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లింది. ఈ సంవత్సరం ప్రధానంగా ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా రైతులకు యూరియా ఎరువులు సకాలంలో అందక పంటల దిగుబడి పూర్తిగా తగ్గింది తీరా ఎంతో కొంత పంటలు చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలు తుఫాన్ల మూలంగా పూర్తిగా రైతాంగానికి నష్టం వాటిల్లింది పత్తి చేలు పూర్తిగా నల్లబడి మొలకలు వచ్చినాయి వరి మొక్కజొన్న మిర్చి నేలమట్టం అయినాయి లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ఈ రోజు అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ కారేపల్లి మండల ప్రతినిధి బృందం పేరుపల్లి మాదారం గ్రామాలలో పర్యటించి పంటల సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ..ప్రభుత్వ యంత్రాంగం వ్యవసాయ అధికారులు యుద్ధ ప్రాతిపాదికపై పంటల సర్వే జరిపి మండల వ్యాప్తంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు పత్తికి30వేలు మిర్చికి వరికి50వేలు మొక్కజొన్నకు 30 వేల చొప్పున ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని తడిసిన అన్ని రకాల పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని మధ్య దళారీల దోపిడీలను అరికట్టాలని పండించిన అన్ని రకాల పంటలకు ఎంఎస్ పి గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు రైతులు కోయి శ్రీనివాస్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి వై జానకి కావేటి నాగేశ్వరరావు అలెం గురవయ్య చంద్రయ్య శివయ్య ఎర్రయ్య నరేష్ రాంబాబు బాటయ్య లక్ష్మీ నాగమణి బుజ్జమ్మ సమ్మయ్య జోగయ్య వెంకన్న బైరుమల లక్ష్మయ్య సమ్మయ్య నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పీఆర్సీ ప్రకటించాలి

**–పెండిరగ్ డీఏలను విడుదల చేయాలి**

**– యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 30)తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలపై వేసిన పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి, అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించిన చావ రవి ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండిరగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యంలను వెంటనే ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండిరగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండిరగ్ బిల్లులైన జీపీఎఫ్ లోన్స్, పార్ట్, ఫైనల్స్, టీఎస్జీఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ పోస్టులను పదోన్నతి ద్వారాభర్తీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, సింగరేణి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవీ.కఅష్ణారావు, బానోత్ మంగీలాల్, మండల కార్యదర్శి ఏటుకూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ పై అవగాహన



**మధిర, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ ఎండి వై నాగిరెడ్డి, విజిలెన్స్ అధికారి యం రవీందర్ సూచనలు మేరకు గురువారం మధిర డిపో మేనేజర్ డి శంకర్రావు ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో నందు ఆర్టీసీ కార్మికులకు ప్రయాణికులకు విజిలెన్స్ పై అవగాహన కలిగించారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు ఈ వారోత్సవాలు జరగనున్నట్లు ఆయన తెలిపారు..

ఈ సందర్భంగా డిపో మేనేజర్ శంకర్రావు మాట్లాడుతూ విజిలెన్స్ అనేది మన అందరి సంయుక్త బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం హెడ్ కానిస్టేబుల్ కె.పూర్ణచంద్రరావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వర్లు, గ్యారేజ్ ఇంచార్జ్ జి. వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

# పరలోకపు గవిని ప్రార్థన మందిరం 4వ వార్షికోత్సవం

**-దినములు చెడ్డవి గనుక సమయం పోనీయక**

**-దేవుని సన్నిధిలో సద్వినియోగం చేసుకోండి**

**-ముఖ్య ప్రసంగికురాలు.డా. సిహెచ్.సంధ్యారాణి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో పరలోకపు గవిని ప్రార్ధన మందిరం.సంఘ కాపరి.వి. డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో సంఘ పెద్ద కాలెపోగు బాబురావు అధ్యక్షతన పరలోకపు గవిని ప్రార్థన మందిరం 4వ వార్షికోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి దైవ వర్తమానం అందించిన పరలోక దర్శనం మినిస్ట్రీ(వరంగల్.జిల్లా. నర్సంపేట) వ్యవస్థాపకు రాలు చింతకుంట్ల డా. సంధ్యారాణి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దినములు చెడ్డవి గనుక సమయమును పోనీయక దేవుని సన్నిధిలో సద్వినియోగం చేసుకునే వారిగా ప్రతి ఒక్కరు ఉండాలని ఆమె కోరారు. యెహోవా అని కాపరిగా పెట్టుకుని జీవిత ప్రయాణం కొనసాగిస్తే,ప్రభువైన క్రీస్తు సంతోషకరమైన సమాధానాన్ని అందిస్తాడని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిహెచ్ వెంకటరత్నం పరలోక దర్శనం మినిస్ట్రీ 2016 లో ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. దేవుని యందు భయభక్తులు గల వారి చుట్టూ ఆయన దూతలు కావలి ఉండి వారిని రక్షిస్తాయని తెలియజేశారు. 4వ మందిరం వార్షికోత్సవం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం సంఘ సభ్యుల మధ్య దైవ సేవకురాలు .సిహెచ్. సంధ్యారాణి - వెంకటరత్నం భార్యాభర్తలకు పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సంఘ సభ్యుల మధ్య సన్మానించిన స్థానిక సంఘ కాపరి డేవిడ్ రాజ్ సతీమణి సంధ్యా రాణి. చివరి ప్రార్థన చేసినవారు కె.బాబూ రావు,స్థానిక సంఘ కాపరి వడ్లమూడి డేవిడ్ రాజ్ దీవెన ఆశీర్వాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో పరలోక గవిని ప్రార్ధన మందిరం సంఘ సభ్యులు, విశ్వాసులు,సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన పత్తిని పరిశీలించిన అధికారులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులు ఆరబెట్టిన పత్తిని గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు.మార్కెట్ కు తీసుకొచ్చిన పత్తి తడవటంతో పరిశీలించారు.పత్తి తేమ శాతం ను పరిశీలించగా దాదాపు 50 శాతం వచ్చింది.రైతులకు పత్తి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని తేమ శాతం వచ్చేలా చూసుకోవాలని అధికారులు సూచించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న తేమ శాతం పరికరం ను రైతులు సద్వినియోగంమ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు. వ్యవసాయాధికారి యం.రాధ.ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**



మండలం ఈశ్వరమాదారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. టీకాలో భాగంగా 29 తెల్ల పశువులకు , 558 నల్ల పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. మొత్తంగా 64 మంది పాడి రైతులకు లబ్ధిచేకూరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ యరబోలు సూర్య నారాయణ రెడ్డి, జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు డాక్టర్ ఆర్.నీలకాంత్ (కూసుమంచి పశువైద్యాధికారి), కె .స్వరూప పి.శ్రీనివాసరావు, ఎండీ. హమీద్ పాషా ఏ. స్వరూప సిహెచ్. మాధవ్ , మున్నగు పశువైద్య సిబ్బంది గోపాలమిత్రులు పి .గోపి , బి. భాస్కర్ రెడ్డి, కె.లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయునికి ఘన సన్మా నం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండలంలోని జక్కేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సుమారుగా ఏడు సంవత్సరాలు పని చేసి స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొంది ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్తున్న తేజావత్ రాంకోటి నీ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గురువారం జక్కేపల్లి పాఠశాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాంకోటి 15 మంది ఉన్న విద్యార్థులను బడిబాట కార్యక్రమంలో కష్టపడి 45 మంది విద్యారుల సంఖ్యను పెంచారని, విద్యార్థులకు చక్కటి బోధనను అందించారని, వారి యొక్క సేవలను కొనియాడారు. టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు మాట్లాడుతూ.. రాంకోటి ఉపాధ్యాయ వృత్తిలోనే కాకుండా ఉపాధ్యాయ సంఘంలో కూడా ఎంతో కష్టపడి మంచి గుర్తింపు తెచుకున్నారని ఆయనకు ప్రమోషన్ రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొని ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పదవ తరగతి, 4,5 వ తరగతుల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, ఒకటి నుంచి మూడో తరగతి విద్యార్థులకు పలకలను రాంకోటి బహుకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మా బాయి, ఉపాధ్యాయిని రమాదేవి, టిపిటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి భద్రు,అధ్యక్షుడు యకయ్య, హై స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రవికుమార్, ఉపేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కృష్ణలత,జానిమియ, జ్యోతి పాల్గొన్నారు..

# వరదల పట్ల ప్రజలను అప్రమతం చేయాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వరదల పట్ల ప్రజలను అప్రమతం చేయాలని నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ యం.యర్రయ్య లు సూచించారు.మండలం లోని సుర్దేపల్లి-పాలారాం వాగు ఉధృతిని గురువారం పరిశీలించారు .రెండు జిల్లాల ప్రజల మధ్య రాకపోకలు లేకుండా కట్టడి చేయాలని. ..కంచె ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ఉధృతి ని ఎప్పటిక ప్పుడు తెలుసుకుని ప్రజలను అప్రమతం చేయాలని అన్నారు.అవసరమైతే ఏటి పరివాహక ప్రాంతాల ప్రజలను పునారావస కేంద్రాలకు తరలించాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు...వరదల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ సతీష్,మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మండల వ్యవసాయాధికారి యం.రాధ,మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, స్థానికులు గరిడేపల్లి రామారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు,పచ్చిపాల రవి,షేక్ లాల్ బి,కాకర్ల హనుమంతరావు,బలుసు హనుమంతరావు, పచ్చిపాల వెంకయ్య,షేక్ మున్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందనవసరం లేదు

**-మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళన చెందనవసరం లేదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని సుర్దేపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తుపాన్ వలన దెబ్బతిన్న పంటల పై మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి పంటలను పరిశీలించినట్లు తెలిపారు.రైతులు ఆధైర్యపడొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి .వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్,తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ యం.యర్రయ్య,మండల వ్యవసాయాధికారి యం.రాధ, మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,స్థానిక రైతులు గరిడేపల్లి రామారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు,పచ్చిపాల రవి,షేక్ లాల్ బి,గడిపుడి రంగారావు,కాకాని లక్ష్మయ్య,కాకర్ల హనుమంతరావు,బలుసు హనుమంతురావు, పచ్చిపాల వెంకయ్య,షేక్ మున్న తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన ఏఓ రామడుగు వాణి..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని ఈశ్వరమధారం, రాజుపేట , మల్లేపల్లి గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను గురువారం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పొలంలో నీటిని వెంటనే తీసివేయాలని , గింజ తయారై కోతకు సిద్ధంగా ఉన్న పొలాలు నీట మునిగినట్లయితే , లీటరు నీటికి 50 గ్రాములు చొప్పున ఉప్పును కలిపి ఆ ద్రావణాన్ని పిచికారి చేసినట్లయితే గింజలు మొలకెత్తకుండా ఉంటాయని రైతులకు సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధి కారులు వంశీ, సౌమ్య , గ్రామాల రైతులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ రూరల్, భద్రాచలం టౌన్, మణుగూరు రూరల్, చంద్రుగొండ
వివరాలకు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : మహమ్మద్ షఫీ
సెల్: 97047 43255

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 31, అక్టోబర్ 2025

# అక్రమాలకు పుట్టినిల్లు జామాయిల్ కాంట్రాక్టర్లు

- దొంగ బిల్లులతో లారీలు రోడ్లపైకి..?
- నల్లధనంతో ప్రభుత్వ పన్ను ఎగనామం..?
- దొంగ రేట్లతో కష్టపడిన రైతు శ్రమాదోపిడి??



**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)-** అప్పటికప్పుడు మధ్యవర్తుల సహాయంతో పక్క రంగప్రవేశం చేసి రైతులకు మాయమాటలు చెప్పి సగానికి పైగా రేటును ఎగరవేస్తు అహర్నిశలు కష్టపడిన రైతులకు శ్రమదోపిడి మొదటి ఎత్తు. కష్ట పడి 20నుండి 25రోజులు మకాం(ఆంధ్ర కత్తిపూడి నుండి వచ్చి తాత్కాలిక గుడారం ఏర్పాటు చేసుకొని ఇక్కడే ఉంటారు)వాళ్లకు కూలి మందం కూడా పడకుండా అతి తక్కువగా టన్నుల లెక్క డబ్బులు ఇచ్చి సుమారు 1000 అక్కడ కూలీల శ్రమ దోపిడి. ఇది పక్కన పెడితే లారీల ద్వారా సరుకును లోడ్ చేస్తారు.

2 లో..

# అనర్హులకు పోస్టింగ్..

## స్టేషన్ తడికలపూడి పాఠశాలలో బాధితుల ఆందోళన



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)-రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ స్కూళ్లలో టీచర్, ఆయా పోస్టుల నియామకాల్లో అనర్హులకు పోస్టింగ్ లు ఇచ్చారని బాధితులు ఆరోపించారు. నోటిఫికేషన్ రద్దు చేసి అర్హులను నియమించాలని కోరారు. గురువారం మండలంలోని తావుర్యాతండా పంచాయతీ స్టేషన్ తడికలపూడి ప్రాథమిక పాఠశాల వద్ద పలువురు బాధితులు సుమారు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. స్టేషన్ తడికలపూడి ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్, ఆయా ఇద్దరు గురువారం విధుల్లో చేరేందుకు రావడంతో వివాదం మొదలైంది.



2 లో..

## తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో..

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని తంగేళ్ళ తండా గ్రామంలో గురువారం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి, పత్తి పంటలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. తంగేళ్ల తండకు చెందిన రైతు గాంధీ. వరి పొలాన్ని సందర్శించి, పంట పరిస్థితిని సమీక్షించారు. పొలంలో నీరు నిల్వ ఉండటం వల్ల ,పంట మరింత నష్టానికి గురయ్యే అవకాశం ఉన్నందున ,వెంటనే నీటి నిల్వను తొలగించి, వరి కోతను ,త్వరితగతిన చేపట్టాలని రైతులకు సూచించారు.

# అంతా....నా ఇష్టం

- ఇష్టం లేకపోతే డ్యూటీ బంద్ చెయ్
- హుకుం జారీ చేస్తున్న "ఆఫీసర్"
- సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలతో చెలగాటం

**మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిపై సెక్యూరిటీ అధికారుల హుకుం ప్రదర్శిస్తున్నారని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు బాహాటంగా చర్చించుకుంటున్నారు.



2 లో..

# అంతా...నా ఇష్టం


రాత్రి వేళల్లో కూడా లైట్లు, షల్టర్ కూడా ఏమీ లేని చోట విధులు చేసే చోటు

మొన్నటిదాకా లోలోపల ఎంతో బాధవున్నప్పటికీ అతి కొద్దిమంది మాత్రమే బాధలను దిగమింగుకుని కుటుంబ పరిస్థితుల దృష్ట్యా విధులను చేస్తూ వచ్చారు.కానీ రెండు రోజుల క్రితం తోటి సెక్యూరిటీ గార్డు శ్రీనును అతి భయంకరమైన కట్లపాము కాటువేయడం..అతను సురక్షితంగా బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. చికిత్స కొద్దిపాటి ఆలస్యమైనా ఏమి జరిగి ఉండేదో అని ప్రతీ ఒక్కరికీ భయంవేసింది. అతని స్థానంలో మనముంటే పరిస్థితి ఏంటనే ఆలోచన అందరిలో వచ్చింది. అడవుల్లో రాత్రివేళల్లో డ్యూటీకి వెళ్లాలంటే వణికిపోతున్నారు. విధులు నిర్వహించే పోస్టుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని ఎన్నిసార్లు సెక్యూరిటీ ఆఫీసర్ కి చెప్పినా పట్టించుకోవడం లేదని సెక్యూరిటీ సిబ్బంది ఆరోపిస్తున్నారు. నేనింతే..అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని..ఏంటని ప్రశ్నిస్తే .నీకు ఇష్టం ఉంటే పనిచేసుకో లేదంటే డ్యూటీ బంద్ చెయ్ అని హుకుం జారీ చేస్తున్నట్లుగా చెబుతున్నారు. డ్యూటీ చేసే కొన్ని పోస్టులు అతి భయంకరమైన స్థితిలో ఉన్నాయని చెప్పినా కూడా ఏమాత్రం ఖాతరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు ఎప్పుడూ మణుగూరు ఏరియాలో ఇటువంటి పోకడలు లేవని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకుని సెక్యూరిటీ గార్డుల ప్రాణాలకు రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించిన .జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



పంట నష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా, రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ ,పత్తి సాగు చేస్తున్న రైతులు, పత్తి అనంతరం మునగ సాగు వైపు దృష్టి సారించాలని కోరారు. మునగ సాగు చేయడం ద్వారా ,ఇప్పటికే జిల్లాలో చాలామంది రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని, మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో, ఎక్కువ లాభాలు పొందాలని సూచించారు. వరి సాగు చేసే రైతులు, బోరు సౌకర్యం ఉన్న వారు, సగం భూమిలో ,ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక లాభాలు పొందవచ్చనన్నారు. రైతులకు సమీకృత వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయం పట్ల సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ, పంటలతో పాటు కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, గేదెల పెంపకం, చేపల పెంపకం, కూరగాయల సాగు వంటి అనుబంధ జీవనోపాధులను ,అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం విస్తృతమవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా వ్యవసాయం స్థిరంగా నిలవడమే ,కాకుండా రైతుల ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుందని వివరించారు.పంట రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులను ఆదేశించడంతోపాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ,ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు జరుగుతుండేలా, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రతి రైతు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు ,జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని అన్నారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏడిఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ ,సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వివాహం చేసుకుని పోలీసులను ఆశ్రయించిన జంట

**- వివాహాన్ని అంగీకరించని యువతి తల్లితండ్రులు,బంధువులు**

**-ఆందోళన చేస్తూ పోలీస్ స్టేషన్ పై దాడికి యత్నం**





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన బాదావత్ గంగ అనే యువతి(మేజర్)జూలూరుపాడు న్యూ కాలనీ కి చెందిన వేమూరి అఖిల్ అనే యువకుడు(మేజర్) ప్రేమ వివాహం చేసుకున్నారు.తన తల్లితండ్రుల నుంచి ప్రాణహాని ఉందని,తమకు రక్షణ కల్పించాలని యువతి యువకుడు జూలూరుపాడు పోలీసులను అశ్రయించారు.తమ కుమార్తె కనిపించడం లేదని మూడు రోజుల క్రితం జూలూరుపాడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే తాత్సరం చేసారని,తమ కుమార్తె చేసుకున్న ప్రేమ వివాహాన్ని అంగీకరించని తల్లితండ్రులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు.తమ కుమార్తెను తమతో పంపించాలని పోలీసులతొ వాగ్వాదానికి దిగారు.వివాహం చేసుకున్న యువతీ యువకుడు మేజర్ లు కావడంతో పోలీసులు తల్లిదండ్రులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసారు.యువతి తల్లితండ్రులు,బంధువులు వినిపించుకొకుండా స్టేషన్ పైకి దూసుకు వచ్చి దాడి చేసే ప్రయత్నం చేశారు.జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి అప్రమత్తమై ఆందోళన చేస్తున్న వారిని చెదరగొట్టి పోలీస్ స్టేషన్ నుండి బయటకు పంపించారు.సమాచారం తెలిసిన కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతి బంధువులు నచ్చచెప్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.యువతి యువకుడు చదువుకు సంబందించిన సర్టిఫికెట్ లను పరిశీలించామని వారు మేజర్ లు కావడంతో వారికి రక్షణ కల్పించామని డిఎస్పి అన్నారు.పోలీస్ స్టేషన్ పై దాడికి యత్నించిన వారిని గుర్తించి చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని డిఎస్పి అబ్దుల్ రహమాన్ తెలిపారు.దాడి జరిగిన సమాచారం అందుకున్న చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ,సుజాతనగర్ ఎస్సై రమాదేవి,చుంచుపల్లి ఎస్సై ఉమా,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి,త్రి టౌన్ ఎస్సై శివ ప్రసాద్, పోలీస్ సిబ్బంది బందోబస్త్ నిర్వహించారు.

## అక్రమాలకు పుట్టినిల్లు జామాయిల్ కాంట్రాక్టర్లు..?

కచ్చితంగా వేబిల్ ఇవ్వాలి. కొంత మంది కాంట్రాక్టర్లు వేబిల్ల్ ఇవ్వకుండా పంపించి ప్రభుత్వానికి రావాల్సిన జీఎస్టీ ను విల్లె దోచుకుంటారు. అక్కడ ప్రభుత్వానికి భారీ నష్టం. ఒక వేళ 10లారీలలో ఒక లారీ కి వెబిల్ ఇచ్చిన అందుకో సరుకు విలువ ఇప్పుడు మార్కెట్ విలువ కన్నా 70శాతం తక్కువ చేసి చూపించి అక్కడ కూడా ప్రభుత్వ మోసానికి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంలో వీరు సిద్ధహస్తులు. అలా ఉన్న కానీ సరుకును ఎక్కువ శాతం మూడు విధాలుగా విభజిస్తారు ఒకటి ప్లేవుడ్ తయారీకి తరలించడం,రెండు ఇతర రాష్ట్రాల వారితో కలసి బాదుల రూపంలో విక్రయిస్తారు.మూడు పేపర్ తయారుచేసే కర్మాగారాలకు పంపించటం.ఈ మూడు విధాలుగా ఎక్కడికి పంపినా దొంగ బిల్లులతో ప్రభుత్వాన్ని దుమ్మా కొట్టించటం ఖాయం. ఫైనల్ గా పేమెంట్ తీసుకునేటప్పుడు మాత్రం వీరి చిందులు అంత ఇంత కాదు. మొత్తం లక్షలలో నల్ల ధనం మూలుగుతున్న వారి వద్ద నుండి అనధికారిక లెక్కల ప్రకారం హవాలా దారిని ఎంచుకొని డబ్బును పెద్ద పెద్ద నగరాల నుండి రప్పించుకొంటారు.ఇందులో బ్యాంక్ ట్రాన్స్ఫర్ కాకుండా ఉండటం వల్ల దీనిద్వారా ప్రభుత్వానికి వచ్చే పన్నును ఎగవేత చెయ్యటం వీరి ప్రధాన కార్యక్రమం. ఒక వేళ డబ్బును ట్రాన్స్ఫర్ చెయ్యాల్సి వస్తె మొత్తం డబ్బును కాకుండా కొంత డబ్బు రైతులకు బ్యాంక్ ద్వారా పంపుతారు.అక్కడ కూడా ఇబ్బంది పెట్టు రైతు లబోదిబో మంటే తప్ప డబ్బు ఇవ్వరు ఇన్ని రకాలుగాఉన్న పిచ్చుక కట్టిన గూడును పిల్ల గాలి పడేసినట్టు ప్రభుత్వానికి రావలసిన పన్ను రూపంలో ప్రతి రూపాయి రాబందుల లెక్క దోచుకుంటున్నారా లేదా ...?అనే విషయాన్ని అధికారులే నిర్ధారించుకుంటే లక్షల్లో ఒక్కో జిల్లాకి ప్రభుత్వ ఆదాయం పెరగడంలో ఎటువంటి డొక లేదు అని పరిస్థితిని గమనిస్తున్న ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్న విషయం.

## అనర్హులకు పోస్టింగ్..

ఈ పంచాయతీకి చెందిన తమకు అన్ని అర్హతలున్నా నిబంధనలకు విరుద్ధంగా ఇతర పంచాయతీల నుంచి టీచర్, ఆయాలను నియమించారని బాధిత అభ్యర్థులు బానోత్ మంజుల, బొర్ర స్వరూపరాణి ఆరోపించారు. ఈ విషయమై ఎంఈఓ జగన్ను వివరణ కోరగా..నియమ నిబంధనలు ప్రకారమే నియామకాలు చేపట్టడం జరిగింది. దరఖాస్తులను అమ్మ ఆదర్శ కమిటీలకు సూచించిన పేర్లను కలెక్టర్ కి పంపించడం జరిగింది అని తెలిపారు. వారు ఎంపిక చేసి వివరాలు పంపిస్తే, కలెక్టరు నివేదిస్తామని పేర్కొన్నారు. కాగా పైలట్ ప్రాజెక్టు జిల్లాలో 21 ప్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభించనున్నారు. వీటిల్లో స్టేషన్ తడికలపూడి ప్రాథమిక పాఠశాల కూడా ఉంది. పాఠశాలల్లో టీచర్, ఆయా పోస్టుల భర్తీకి ఆగస్టు 26న నోటిఫికేషన్ విడుదల చేశారు.

## బిటిపిఎస్ లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**–అవినీతి రహితంగా పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి**

**–బిటిపిఎస్ సిఈ బిచ్చన్న**




మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అడ్మినిస్ట్రేషన్ భవనంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. అవినీతి, లంచగొండి తనం నిర్మూలించటంపై అవగాహన కల్పిస్తూ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న మాట్లాడుతూఉద్యోగులందరూ నిజాయితీ గా, అవినీతి రహితంగా పనిచేసి దేశం, సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వాలని, దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు లంచగొండి తనానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఎస్ఈ లు సూర్య నారాయణ, పార్వతి, శ్రీనివాస్, విజిలెన్స్ డీఎస్పీ రమేష్, అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి ,డి ఈ సేఫ్టీ ఆనంద్ ప్రసాద్, ఏడీఈ లు పివివి రమణ, శ్రీనివాస్,సీనియర్ ఇంజనీర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం సాంబాయిగూడెం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ పై జరిగిన వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ జాబితా

**-పకడ్బందీగా తయారు చేయాలి**
**-భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్**

**బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్)** – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ జాబితా ఎటువంటి తప్పులు లేకుండా చాలా పకడ్బందీగా తయారు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం బూర్గంపాడులోని తహశీల్దార్ కార్యాలయంలో ఎస్‌ఐఆర్ మ్యాపింగ్ కేటగిరీల వారీగా'ఏ'నిబి.ఎల్.ఓఈ యాప్‌కు సంబంధించిన అంశాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.ఐ. ఆర్ నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేషన్ కార్యాచరణలో పురోగతి ఉండాలని ఆయన అన్నారు. 2002లో చేసిన ఎస్‌ఐ ఆర్ తో 2025 స్పెషల్ సమ్మర్ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు వేగవంతం చేయాలన్నారు.ఎస్‌ఐఆర్ నిర్వాణ చేసే కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002



ఎస్ ఐ ఆర్ డేటా 2025 ఎస్‌ఐఆర్ డేటాతో సరిచూసుకోవాలని, ఈ రెండు జాబితాలలో కామన్గా ఉండే పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తప్పనిసరిగా ధ్రువీ కరించాలని ఆయన అన్నారు. ఈ శనివారం నాటికి పూర్తిస్థాయిలో ఓటర్ జాబితా మ్యాపింగ్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసాద్, ఆర్‌ఐలు నరసింహారావు, వీర్రాజు, జిపిఓ శ్రీనివాస్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందించాలి

**-భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – అకాల వర్షాలు కురుస్తున్నందున మారుమూల మండలాల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలోని గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట డాక్టర్లకు సూచించారు. గురువారం బూర్గం పాడులోని సిహెచ్సి ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును సిహెచ్సిలో నిర్వహిస్తున్న రికార్డులు, సిహెచ్సిలోని వార్డులు రోగులకు అందుచున్న సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిహెచ్ సి పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందన



సిహెచ్సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. విధులు సక్రమంగా నిర్వహించాలని, సిహెచ్సీలలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, డెలివరీ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు.సిహెచ్ సికి వచ్చే రోగుల పట్ల మర్యాద పాటించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి తగినన్ని మందులు అందించాలని ఆయన అన్నారు. సిహెచ్సి పరిధిలో పనిచేస్తు న్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు.డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సిహెచ్సి లో సరిపడా మందులు అందుబాటు లో ఉంచుకొని, మలేరియా డెంగ్యూ మరణా లు సంభవించకుండా చూడాలన్నారు. సిహెచ్సీ ఆవరణలో చెత్తాచెదారం ఉండకుండా చూడాలని, టాయిలెట్, బాత్రూం ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలన్నారు.అనంతరం తానే స్వయంగా బ్లడ్ టెస్ట్ చేయించుకుని తనకు ఎటువంటి వ్యాధి సోకిందో దానికి సంబంధించిన రిపోర్టులు తనకు పంపించాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో సిహెచ్ సి పర్యవేక్షకుడు ముక్కంటి ఈశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత, డాక్టర్ అమరేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో 3.5 కిలోల గంజాయి పట్టివేత

**-ఫలితాలిస్తున్న డ్రగ్స్ పై యుద్ధం**
**-ఒక వ్యక్తి అరెస్టు**

మణుగూరుఆర్‌సి, సూర్య(మేజర్‌న్యూస్)- జిల్లా ఎస్పీరోహిత్ రాజు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్యం(డ్రగ్స్ పై యుద్ధం) కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం రావడంతో ప్రజలు మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్లో గల చల్ల శ్రీనివాస్ ఇంట్లో గంజాయి ఉందని సమాచారం ఇవ్వగా ఉన్నత అధికారులకు తెలియజేసి గవర్నమెంట్ పంచుల సమక్షంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు చల్లా శ్రీనివాస్ ఇంటిని సోదా చేయగా ఇంట్లో 3.5 కేజీల గంజాయి దొరకిందని సిఐ నాగబాబు తెలిపారు.అతన్ని విచారించగా తన అన్న కొడుకు అయిన చల్లా సతీష్ తన స్నేహితుడు రేపాకుల సాగర్ కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలంటే గంజాయి అమ్మితే వస్తాయని




చెప్పి వారిద్దరూ సీలేరు నుండి గంజాయి తీసుకువచ్చి అమ్ముతుంటారని తెలిపారు. చల్లా శ్రీనివాస్ కూడా అమ్ము కోవచ్చు అనే ఉద్దేశంతో ఇంట్లో నిల్వ ఉంచగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం చల్ల శ్రీను ఇంట్లో గల 3.5 కేజీల గంజాయి స్వాధీన పరుచుకొని శ్రీనివాస్ పై, సీలేరు నుండి గంజాయి తీసుకు వస్తున్నటువంటి చల్లా సతీష్, రేపాకుల సాగర్ పై కేసు నమోదు చేయటం జరిగిందని తెలిపారు.చల్లా శ్రీనివాసును గురువారం రిమాండ్ కు పంపించడం జరుగుతుందని..అంతకుముందు చల్లా సతీష్, సాగర్‌లను ములుగు జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీఎంఆర్ఎస్‌లో సబ్ కలెక్టర్ పర్యటన



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)- మండలకేంద్రంలోని టీజీఎంఆర్ఎస్ బూర్గంపాడు గర్ల్స్ పాఠశాలను భద్రాచలం కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, వసతి గృహం, సిక్ రూమ్, వంటగది, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, ఆర్ట్ రూమ్, వాష్‌రూమ్స్, ప్రొవిజన్ గది మొదలైన వాటిని సమీక్షించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విషయ పరిజ్ఞానం, సాంకేతిక అవగాహన, మా ట్లాడే ఆంగ్ల భాష నైపుణ్యం,సామాజిక చైతన్యం చూసి మెచ్చుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పీవి.గీతా జ్యోతి నిబద్ధత, పాఠశాల పరిపాలన పట్ల ఉన్న ఆసక్తిను సబ్ కలెక్టర్ ప్రశంసించారు. అలాగే బోధన బోధేతర సిబ్బంది కృషిని అభినందించారు.భోజనపు మెనూ, ఆహార నాణ్యతను పరిశీలించి, వార్డెన్, వంట సిబ్బందిని వారి శ్రద్ధ, పరిశుభ్రత, విద్యార్థుల పట్ల చూపిస్తున్న శ్రద్ధను అభినందించారు.విద్యార్థులకు మరిన్ని లైబ్రరీ పుస్తకాలు ప్రొజెక్టర్ త్వరలో అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విలువైన సూచనలు చేశారు.సబ్ కలెక్టర్ పర్యటన విద్యార్థులు, ఉపాధ్యాయులందరికీ ప్రేరణాత్మకంగా ఉత్సాహభరితంగా నిలిచింది.

## ఐఎన్ టియుసి నేత జనక్ ప్రసాద్ కుమారుని వివాహ రిసెప్షన్ హాజరైన ఇబ్రహీం





ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)-ఐఎన్ టియుసి సెక్రెటరీ జనరల్ ప్రసాద్ కుమారుడు అనుదీప్ ప్రియాంకల వివాహ రిసెప్షన్ హైదరాబాదులో జరిగిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన ఐఎన్టీయూసీ సెంట్రల్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డిని మర్యాద పూరకంగా కలిశారు.

## మొంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి**

మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్‌న్యూస్)- గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న మొంథా తుఫాను ప్రస్తుతం తెలంగాణలో కూడా తీవ్రస్థాయిలో విరుచుకు పడుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి కోరారు.పలుచోట్ల అనేక పంటనష్టం జరిగిందని తుఫాన్ నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, మీరు నిలిచిన ప్రాంతాల్లో రాకపోకలు నిలిపివేయాలని, లో లెవెల్ బ్రిడ్జి ఏరియాలో భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు ద్వారా విష జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, మున్సిపాలిటీ, పంచాయతీ పారిశుద్ధ కార్మికులు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.



# విజయవంతమైన ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం







**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సారథ్యంలో ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు, మహిళలు, వృద్ధులు పొగాకు, మద్యం సేవించే వారు ఉచిత పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది దాని మొదటి లక్షణాలు ఏమిటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ ఉచిత శిభిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఆర్థిక సమస్యలు తొలగించడం కోసమే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు

**-భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలు**
**-డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ**
**- హాజరుకానున్న 40 దేశాల ప్రతినిధులు**
**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు పూర్తయ్యాయని, భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథంపేర్కొన్నారు. గురువారం మండలపరిధిలోని పాండు రంగాపురంలో ఇంటింటికి సిపిఐ ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ విరాళాలు సేకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయన్నారు. బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారు. కాన్పూర్ మిరట్ పెషవర్ తదితర కుట్ర కేసులను పెట్టి జైల్లో నిర్బంధించారు. వెట్టి చాకిరి విముక్తి కొరకు కార్మిక విద్యార్థి రైతు యువజన మహిళా. తదితర ప్రజాసంఘాల నిర్మించి ఆనాటి నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. పాల్వంచ మండలంలో ప్రజలంతా ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో వేలాదిగా. పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల కార్యదర్శి వీసం శెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మన్నెం వెంకన్న, పెద్ద వెంకటరామయ్య, కోటి తిరుపతయ్య, వెంకటరత్నం, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ పోటీలు



**చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలోని కిన్నెరసాని ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో జరగవలసిన సబ్ జూనియర్ బాలబాలికల సెలక్షన్ ట్రయల్స్ వర్షాల కారణంగా ర్యాంకింగ్ పద్ధతిలో ఈ సెలక్షన్ ట్రైల్స్ ను నిర్ణయించారు. గత 15 రోజులలో క్రీడాకారులు కనబరిచిన ప్రతిభను ఆధారంగా తీసుకొని అధిక స్కోర్ పాయింట్స్ సాధించి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి లో జరిగే ఆర్చరీ టోర్నమెంటుకు పంపించడం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శంకరయ్య పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ ఆర్చరీ టోర్నమెంట్ కు ఎంపికైన క్రీడాకారులవివరాలని వెల్లడిస్తూ ఇండియన్ రౌండ్ బాలురు:కే. రామచరణ్, ఎం. చరణ్, కే. దిలీప్ కుమార్,కే. వినోద్ కుమార్, వి. సంతోష్, జి. విజయవర్ధన్..... ఇండియన్ రౌండ్ బాలికలు: ఈ. అవంతిక, బి. సంజనా శ్రీ, పి. వర్షిత,కే. జోష్న,ఎం గౌతమి, జే. సంస్కృతి...... రికర్వ్ బాలురు:టి. వెంకట యోగేశ్వర్, డి. ఆదిత్య ప్రకాష్ టి. మోహన్ రెడ్డి, పి. దేవాంగ్ స్వామి. కాంపౌండ్ బాలురు: బి. శివ శశాంక్. ఎంపిక అయినట్టు తెలిపారు.

# సామాజిక సేవలో బిఆర్ఎస్ పార్టీ

**-అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు చేయూత**
**-రూ15 వేల ఆర్థిక సాయం..**



మణుగూరుఆర్సి,సూర్య(మేజర్న్యూస్)– సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో మరో మానవతాసేవా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రామానుజవరం పంచాయతీ పరిధిలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన ఎరుపెల్లి లక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా.. ఆమెకు చేయూతగా రూ. 15 వేలను ఆర్థికసాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ రామానుజవరం పంచాయతీ గ్రామశాఖ అధ్యక్షులు లేళ్ల కృష్ణ సారథ్యంలో నిర్వహించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, ప్రజల సమస్యలు పార్టీకి ప్రాధాన్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మణుగూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు అక్కి నరసింహారావు, గ్రామ నాయకులు బొగ్గుల నాని, గంధం నతనేలు, మందారు సతీష్, పిట్టల పోతురాజు, రాజబోయిన కృష్ణ, నడికోప్పుల సిద్దు, పిట్టల శ్రీను, కారం మనోహర్, చరప వంశీ, మడకం నాగేంద్రబాబు, సిరిగిడి చిన్న, వలిశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఎరుపెల్లి లక్ష్మి కుటుంబ సభ్యులు గురు బాబు, దుర్గమ్మ, సూరిబాబు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బంజారాల ఆర్యాద్య దైవం శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు సన్నాహాలు ...

**- వివరాలు వెల్లడించిన డాక్టర్ శంకర్ నాయక్**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రేగళ్ల క్రాస్ రోడ్ సమీపంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటు చేసేందుకు అన్ని సన్నాహాలు చేస్తున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు. గురువారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు లక్షల మంది బంజారా జనాభా కలిగి ఉన్నారు. జిల్లాలో ఎక్కడ బంజారాలకు ఆలయాలు గాని. జాతరలు గానీ లేకపోవడంతో గత కొన్ని ఎళ్లుగా బంజారా జాతి బిడ్డలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. భవిష్యత్ తరాలకు మా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్. తుల్జా భవాని ఆలయ నిర్మాణాలు జరగాల్సిన అవసరం ఉందని. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో తుల్జా భవాని జాతర ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న బంజారా బిడ్డలు అందరూ ఈ జాతర ఏర్పాటులో భాగస్వాములు కావాలన్నారు. రేగళ్ల గ్రాస్ రోడ్డు సమీపంలో 2018 సంవత్సరంలో ప్రభుత్వం కొంత భూమిని కేటాయించడం జరిగిందన్నారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి తుల్జా భవాని జాతర ఏర్పాటు చేసుకునేందుకు విన్నవించడం జరిగిందన్నారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ని బంజారా తరపున ప్రభుత్వంతో మాట్లాడి జాతర ఏర్పాటుకు సహకరించాలని కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి నిధులు కేటాయించి తుల్జా భవాని జాతర ఏర్పాటులో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజర సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, గుగులోతు రాజేష్ నాయక్, బానోత్ బాలు నాయక్, బంజర భవన్ పాల్వంచ భుఖ్య చందు నాయక్, బానోత్ రాము నాయక్, ఉపేందర్, రాములు, లావుడియా సత్యనారాయణ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ కేశవ నాయక్, మోహన్ నాయక్, సేవాలాల్ సేన చందర్ నాయక్, సైదులు, ఏజెన్సీ పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ లాల్ సింగ్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ జిల్లా అధ్యక్షుడు అశోక్ బాబు, కన్సీరాం నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోరెన్సిక్ సాక్ష్యం పై అవగాహన సదస్సు ను విజయవంతం చేయండి

**ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ గోపికృష్ణ, సుంకర భానుప్రియ**



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–

న్యాయవిభాగం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల కోసం "ఫోరెన్సిక్ సాక్ష్యం పై అవగాహన కార్యక్రమం నవంబర్ 1న శనివారం ఉదయం 10:30 గంటలకు కొత్తగూడెం అడ్వకేట్స్ లైబ్రరీ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఐ.ఎల్.పీ.ఏ. జిల్లా కన్వీనర్ గోపికృష్ణ, మహిళా కన్వీనర్ సుంకర భానుప్రియ తెలిపారు. గురువారం న్యాయవాదుల లైబ్రరీ హాల్ లో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జరగనున్న "నేటి న్యాయవ్యవస్థలో ఫోరెన్సిక్ – శాస్త్రీయ సాక్ష్యాలు అత్యంత కీలకమైనవని, న్యాయవాదులు ఈ రంగంలో అవగాహన పెంపొందించుకోవడం ద్వారా న్యాయ సాధనలో మరింత సమర్థవంతంగా వ్యవహరించగలరని అన్నారు. సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డా. మోహన్ ఎర్రగోళ (పి హెచ్ .డి), ఫౌండర్ – డైరెక్టర్, ప్రోబ్ ల్యాబ్ ఫోరెన్సిక్, హైదరాబాద్, ప్రధాన వనరుల నిపుణుడిగా పాల్గొని ఆయా అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలతో అవగాహన కల్పిస్తారని పాలీగ్రాఫిక్ అండ్ ఫింగర్‌ప్రింట్ టెస్టులు,నార్కో విశ్లేషణ,లై డిటెక్షన్,సంతకం పరీక్ష డిజిటల్ ఎవిడెన్స్ ఫోరెన్సిక్ ల్యాబ్ విధానాలు, శాస్త్రీయ విశ్లేషణ పద్ధతులు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి పి.వసంత్, విశిష్ఠ అతిథిగా అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత హాజరుకానున్నారని వీరితో పాటు ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపాల మహాలక్ష్మి, యెర్రా కామేష్, సాధిక్ పాషా, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, దొడ్డా సామంత్, మేకల దేవేందర్, అడపాల పార్వతీ, పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్, వడ్లకొండ హరిప్రసాద్, లక్ష్మీ సరిత, ఇందిరా ప్రియదర్శిని, బేబీ షామిలి, దారావత్ రాధాకృష్ణ, ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్, మెడికల్ కార్డ్ తో రెన్యువల్ చెయ్యాలి

**–సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిఎం కు వినతి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల మెడికల్ కార్డ్ రెన్యువల్ చేయ్యాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. గురువారం జీఎం ( పర్సనల్) ఈ మేరకు కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పెన్షన్ రెన్యువల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమాన్ని సింగరేణి యాజమాన్యంతో కలసి చేపట్టిన కార్యక్రమాన్ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వాగతిస్తుందని తెలిపారు, కాని సింగరేణి విశ్రాంతి ఉద్యోగులు ప్రతి సంవత్సరం పెన్షన్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ తో పాటు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన కంట్రిబ్యూటరీ పోస్ట్ ? ర్కిటెర్ మెడికేర్ స్కీం(సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు రిటైర్డ్ ఉద్యోగితో పాటు భాగస్వామి కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరముందని తెలిపారు. పెన్షన్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ వారికి, సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ కొరకు సింగరేణికి సమర్పించాలని వివరించారు. సిఎంపీఎఫ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమంలో సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 స్పెషల్ డ్రైవ్ శిబిరాల్లో కొంతమంది విద్యావంతులైన సింగరేణి ఉద్యోగులను నియమించి రిటైర్డ్ ఉద్యోగుల సిపిఎర్ఎస్ కార్డు రెన్యువల్ చేయడం వలన విశ్రాంతి ఉద్యోగులకు శ్రమ తగ్గడానికి దోహద పడుతుందని పేర్కొన్నారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల తరుపున జి.యం (పర్సనల్) వెల్ఫేర్ ని మెమోరాండం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మంతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, వంగ వెంకట్, క్రిస్టోఫర్, హుమాయూన్, రాజేశ్వరరావు, బండారి మల్లయ్య, మధుకృష్ణ, అబ్బాస్, అలీ, షబ్బీర్, అల్లి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు... జర బొల్లినగర్ సమస్యలు పట్టించుకోండి

**లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం: సీపీఎం పార్టీ**





ఇల్లందుఆర్సి, సూర్య, మేజర్ (న్యూస్)–ఇల్లందు మండలం 21 ఫిట్ ఏరియాలోని బొల్లి నగర్ గ్రామ సమస్యలను అధికారులు గాని, పాలకవర్గాలు గాని ఏమీ పట్టించుకోవడంలేదని, ఒకవేళ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని సిపిఎం పార్టీ నాయకులు హెచ్చరించారు.గురువారం వారు బొల్లి నగర్ ఫలితాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రొంపెడుకు సైడు కాల్వలు ఇచ్చిన సింగరేణి,నిర్వాసిత 21 ప్రాంతం లోని ఇళు ్ల,అంగన్వాడీ స్కూలు నీటిలో మునిగినప్పటికీ ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. ఒకప్పుడుసింగరేణికి సిరులు కురిపించిన 21పిట్ ఏరియా నేడు వేలవేల బోతున్న దనీ, సింగరేణి సంస్థ,పాలకులు పట్టించుకోకపోవడంతో 21 ప్రాంతం త్వరలో బొందలగడ్డగా మారనుందా అని వారు ప్రశ్నించారు.ఇల్లందు మండల లోని 21ఏరియా ప్రాంతానికి చరిత్ర ఉన్నదనీ, సింగరేణికి ప్రధాన ఆదాయవనరులు గల భూ గర్భ గనులు 20,21,22,23,24 పిట్ లు, ఇంక్లైన్ లత స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు రొంపెడు గ్రామ పంచాయతీ ఉండటం వల్ల సింగరేణి నిధులతో రొంపెడు మెయిన్ రోడ్డు కు ఇరువైపుల సైడు కాల్వలు నిర్మించారనీ అన్నారు. గత కొన్నేళ్ల నుండి 21 ప్రాంతాన్ని పట్టించుకున్న నాధుడే లేడనీ,కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాక వచ్చిన పాలకవర్గం ఏమీ చేయలేదనీ,ఇప్పటికైన కల్తీ రామయ్య గుంపు నుంచి మొండితతోగు వరకు రోడ్డుకు ఇరువైపులా సైడు కాల్వలు నిర్మించాలనీ, లేనియెడల వర్షపునీరు ఇళ్లలో చేరి నీటమునుగు తున్నాయనీ వారన్నారు. ఇప్పటికైనా సైడు కాల్వలు నిర్మించకపోతేదీనిపై సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని సీపీఎం పార్టీ నేత అబ్దుల్ నబీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సుల్తానా, గుళ్ళ సదయ్య, సింగారపు సారయ్య, యాటకారి లక్ష్మీ, గొడుగు అనిత, గుళ్ళ మమత, బొల్లి జయశ్రీ,గుళ్ళ చందు,గుళ్ళ కళ్యాణి,గుళ్ళ భార్గవి, గుళ్ళ విజయ తదితరులు పాల్గొన్నారు.

## జనని హోమ్ ఫుడ్స్ ను ప్రారంభించిన కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –వినియోగదారులకు స్వచ్ఛమైన నూనెలతో తయారుచేసిన ఆహార పదార్థాలను అందించి,వారి ఆరోగ్యాన్ని కాపాడాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మునిసిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనని హోమ్ ఫుడ్స్‌ను గురువారం కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాల తయారీలో వ్యాపారస్తులు పరిసరాల పరిశు భ్రత పాటించాలన్నారు. ఆహార పదార్థాల తయారీలో కల్తీ లేని వంటనూనెలు నెయ్యిని వాడాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి. బిఆర్ఎస్ నాయకులు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )– తుఫాన్ తో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి, రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల కార్యదర్శి. బోడ.బాలునాయక్ గురువారము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లిలో విలేకరులతో మాట్లాడారు. అన్నం పెట్టే రైతన్న మొంథా తుఫాన్ దెబ్బకు ,కన్నీరు పెట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ఇప్పటికే భారీ వర్షాల నేపథ్యంలో పంట దిగుబడి ,అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ, చేతికి అందిన కొద్ది మాత్రం పంట సైతం తుఫాను ప్రభావంతో, నేలకొరిగిన మిరప, మొక్కజొన్న, వరి, పత్తి పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో, రైతులు పెట్టిన పెట్టుబడి రాక, ఆశించిన దిగుబడి రాక ,పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని తంగేళ్ల తండా, కుంటాల తో పాటు పలు గ్రామాలలోనీ రైతులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇక వరి, మిర్చి తోటలు, పత్తి పంట పొలాలు సైతం తుఫాను ఈదురు గాలుల నేపథ్యంలో నేలకొరిగాయి. పంట పొట్ట కొచ్చిన తరుణంలో తుఫాన్ ఎఫెక్ట్ వల్ల రైతులు విలవిల్లాడుతున్నారు. పంట నేలకొరవడం ,నీట మునగడంతో ,ఆరుగాలం కష్టించిన ,కష్టానికి పెట్టుబడి సైతం ఫలితం లేకుండా, పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులతో సర్వే నిర్వహించి పంట నష్టపరిహారం రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వ్యక్తి అదృశ్యం... కేసు నమోదు.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలో మిట్టగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యంపై అశ్వాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సిఐ అశోక్ రెడ్డి తెలియజేశారు. వివరాల్లోకి వెళితే మిట్టగూడెం గ్రామానికి చెందిన అక్కినపల్లి కిషోర్(39) ఈ నెల 26న మధ్యాహ్నా సమయంలో తన ఇంటి నుండి బైక్ పై మణుగూరు వెళ్లి తిరిగి రాలేదు, కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం తమ బంధువులు,తెలిసిన వాళ్ల ఇళ్లలో వెతుకినా జాడ దొరకలేదు. కిషోర్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఎవరైనా ఇతనికి సంబంధించిన వివరాలు గానీ ఆచూకీ గానీ తెలిసినట్లయితే 8712682093 నెంబర్ కు తెలియజేయాలని ఆయన కోరారు.

# ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

-యువత సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్
-నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్



కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)- ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం జిల్లా యువతకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా యువత ఫర్నిచర్ ప్రొడక్షన్, ఇన్‌స్టలేషన్, మెషిన్ ఆపరేషన్ రంగాల్లో నైపుణ్యం సాధించి స్థిరమైన ఉద్యోగ అవకాశాలు పొందగలరని ఆయన చెప్పారు.జిల్లాలో ఇప్పటికే మొదటి విడతలో 8 మంది గిరిజన యువత ఎన్ఎస్ టిఐ,ఎఫ్ఎఫ్ఎస్‌సి హైదరాబాద్‌లో శిక్షణ పూర్తి చేశారని, వారు రూ 15వేలు వేతనంతో అప్రెంటిస్‌గా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు ఈ కార్యక్రమం ద్వారా రెండవ విడతకు 20మంది అభ్యర్థులు ఎంపిక చేయబడనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఒక బ్యాచ్ తరువాత మరో బ్యాచ్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు కూడా తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 5 లోపు ఈ గూగుల్ ఫారం ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.డ్రాయింగ్‌పై టెస్ట్ నవంబర్ 6న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించబడుతుందని,ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ నవంబర్ 15నుండి ఎన్ఎస్ టిఐ, ఎఫ్ఎఫ్ఎస్‌సి, హైదరాబాద్‌లో ప్రారంభమవుతుందని తెలిపారు.అభ్యర్థుల అర్హతలను వెల్లడించారు... కనీసం10వ తరగతి ఉత్తీర్ణత, 18-35 సంవత్సరాల వయస్సు, డ్రాయింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత, ఆధార్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు తప్పనిసరి...ఆధార్, బ్యాంక్ అకౌంట్‌లు అభ్యర్థి మొబైల్ నంబర్‌తో లింక్ అయి ఉండాలి.శిక్షణ పూర్తయిన తర్వాత నెలకు రూ.15వేలు నుండి రూ.30వేలు వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ వివరించారు. కాగా, రిజిస్ట్రేషన్ ఫీజు జిల్లా యంత్రాంగం తరపున అందించనుండగా,అభిమన్య ఇంటీరియో ప్రయివేట్.లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ వర్మ, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద అభ్యర్థుల కోసం హైదరాబాద్‌లో వసతి మరియు భోజన సదుపాయం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివరాలకు 79958 06182, 77994 70817 నెంబర్ల ను సంప్రదించాలని తెలిపారు.

# పోలీస్ అమరులను స్మరించుకోవడం అందరి బాధ్యత

- కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్
- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్







కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) - ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు రక్షణ కల్పించే క్రమంలో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం అందరి బాధ్యతని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్లో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ రెహమాన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను ప్రత్యక్షంగా సందర్శించి, పోలీసు వ్యవస్థ పనితీరును దగ్గరగా గమనించారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులకు డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), అల్లర్ల నియంత్రణ పరికరాలు (స్మోక్ గన్, షెల్స్), బాంబు నిర్వీర్య విభాగం పని తీరును చూపించి వివరించారు. అదేవిధంగా డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, షీ టీం, సైబర్ క్రైమ్ విభాగం, భరోసా సెంటర్, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం వంటి విభాగాల కార్యకలాపాలను విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించే విధానం గురించి కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3 టౌన్ సీఐ శివప్రసాద్, 1 టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, భరోసా సెంటర్ ఎస్సై అరుణ, షీ టీం ఆర్ఎస్సై రమాదేవి, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం అధికారులు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడటం వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఐ.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమంలోభాగంగా గురువారం అశ్వాపురం మండలంలోని మిట్టగూడెంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో స్థానిక సిఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మారకద్రవ్యాలకు యువత బానిస అవ్వడం వల్ల శారీరకంగా, మానసికంగా, ఇబ్బంది పడుతూ వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. ప్రతి ఒకరు మత్తు పదార్థాలను వినియోగించడంపై జరిగే నష్టం పై తోటి స్నేహితులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఇన్స్పెక్టర్ అశోక్, ఎస్సై రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## 108 వాహనాన్ని తనిఖీ చేసిన అదనపు వైద్యాధికారి.




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వాపురం ప్రాథమిక వైద్యాశాలలోని 108 అంబులెన్సును భద్రాచలం అడిషనల్ డి ఎం హెచ్ ఓ సైదులు గురువారం తనిఖీ చేసి రికార్డులని పరిశీలించారు. 108 సేవలు గురించి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ 108 అంబులెన్సు సేవలు అందుబాటులో ఉండాలని సూచనలు అందజేశారు. ఈ తనిఖీ లో అశ్వాపురం వైద్యాధికారిని సంకీర్తన ,108 సిబ్బంది ఈ.ఎం.టి సుజాత, 108 పైలట్ రామక్రిష్ణ, పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండాల పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

గుండాల,సూర్య (మేజర్ న్యూస్) - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ స్మారక దినోత్సవ సందర్భంగా గురువారం గుండాల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం సిఐ రవీందర్, ఎస్సై సైదా రహూఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల నుండి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్టేషన్‌లో జరుగుతున్న వివిధ విధులైన రిసెప్షన్, గార్డ్ డ్యూటీ, సిసిటి ఎన్ఎస్, బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్, ఎస్‌హెచ్ఓ పనితీరు తదితర అంశాలను ఎస్సై సైదా రహూఫ్ వివరించారు. పోలీస్ స్టేషన్ వ్యవహారాలు, ఇన్వెస్టిగేషన్ ప్రక్రియపై సీఐ లోడిగ రవీందర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోలీస్ స్టేషన్ కు సంబందించిన అన్ని విభాగలను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు.



# పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదు కోవాలి

-జిల్లా లో కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలి
- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-మొంథా తుపాన్ ముందు, తర్వాత కురిసిన భారీ వర్షానికి జిల్లాలో పత్తి, వరి, మొక్కజొన్న తదితర రైతాంగం తమ పంటలు తీవ్రంగా నష్ట పోయారాని అలాగే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల ప్రైవేట్ వ్యాపారుల చేతిలో మోసాలకు గురికావాల్సి వస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టర్ కి మెమోరాడం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం ఏఐయుకేస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర వెంకన్న అమర్లపూడి రాము మాట్లాడారు. జిల్లా లో కురిసిన వర్షాల వల రైతులకు చేతికి వచ్చిన పంటలు భారీగా దెబ్బతిని రైతులు నష్ట పోయారని వారిని ప్రభుత్వ వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ 50 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. తడిసిన, మొలకెత్తిన, రంగు మరిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారమే కొనుగోలు చెయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయిని రాజు, కల్లూరి కిషోర్, బానోత్ ధర్మ, పందూరి వీరబాబు, కిసరి వెంకటేష్, బైరు వెంకన్న,నకిరికంటి నాగేశ్వరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ,1.50లక్షల టేకు దిమ్మెల పట్టివేత



మణుగూరు ఆర్‌సి/పినపాక,సూర్య (మేజర్‌న్యూస్)- ఏడూళ్ల బయ్యారం అటవీశాఖ రేంజ్ పరిధిలోని బయ్యారం గ్రామ సమీపంలో నమ్మదగిన సమాచారం మేరకు ఓ ఖాళీ ప్రదేశంలో దాచి ఉంచిన రూ,1.50 లక్షల విలువ చేసే నాలుగు టేకు దిమ్మలను పట్టుకుని అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు ఏడూళ్ల బయ్యారం ఎఫ్ఆర్‌ఓ కె.తేజస్విని తెలిపారు.ఈ దాడులలో డిఆర్ఓ అరుణ పాల్గొన్నారు.

## భూ వివాదంలో మనస్థాపం చెందిన వ్యక్తి బలవన్మరణం

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన భానోతు కబీర్ దాస్(45) అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడని జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి పేర్కొన్నారు.కబీర్ దాస్ మరణానికి గల వివరాలను ఎస్సై రవి వెల్లడించారు. కబీర్ దాస్ కు మాచినపేట రెవెన్యూ పరిధిలో 0.35 గుంటల వ్యవసాయ భూమి ఉన్నదని అ భూమిని కబీర్ దాస్ సోదరుని కుమారుడు బానోతు లింగ ఆక్రమించుకొని భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసాడని,అ భూమి లింగా దని బానోతు హేమ్లు తప్పుడు కాగితాలు సృష్టించాడని తెలిపారు.అ భూమిని కబీర్ దాస్ పేరుపై పట్టా చేయిస్తానని గుగులోతు కృష్ణ అనే వ్యక్తి మూడు లక్షల రూపాయలు కబీర్ దాస్ వద్ద నుంచి తీసుకున్నాడని,గ్రామ పెద్దమనిషి అయిన భానోతు కిషన్ కలుగజేసుకుని అట్టి భూమి కబీర్ దాస్ పేరుపై పట్టా చేయించవద్దంటూ లింగాపై ఒత్తిడి చేశాడని తెలిపారు.అయితే మృతుడు కబీర్ దాస్ తన భూమి చుట్టూ లింగా వేసిన ఫెన్సింగ్ తీయించాలని లింగా,సునీత ను వేడుకున్నాడని,మృతుడి మాటలు వినిపించుకొకుండా ఏం చేసుకుంటావో చేసుకో అని అసభ్యపదజాలంతో దుషించారని,బానోతు లింగా, అతని భార్య సునీత లు బానోతు హేమ్లు,గుగులోతు కృష్ణ,బానోతు కిషన్ ల ప్రొద్బలంతో కబీర్ దాస్ ను ఇబ్బందులకు గురి చేసారని పేర్కొన్నారు.వారు పెట్టిన ఇబ్బందులు భరించలేక తన భూమి తనకు దక్కకుండా పోతుందేమోనన్న మనస్థాపంతో కబీర్ దాస్ ఈ నెల 21న తన ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కొరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని వెల్లడించారు.మెరుగైన చికిత్స కొరకు ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి,అనంతరం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించగా కబీర్ దాస్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడక కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం 5 గంటల సమయంలో మృతి చెందినాడని తెలిపారు.మృతుడి కుమారుడు భానోత్ నందు ఫిర్యాదు మేరకు బానోతు లింగ,సునీత,బానోతు,హేమల,గుగులోతు కృష్ణ,బానోత్ కిషన్ లపై జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చటం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని నాగుపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా గురువారం గృహప్రవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంగోత్ నాగు, భార్గవి దంపతుల కొత్త ఇంటిని ప్రారంభించి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## మత్తు వ్యసనం జీవితం అంధకారం

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని టేకులపల్లి బోడు క్రాస్ రోడ్ సెంటర్‌లో ఆటో డ్రైవర్ లకు, ప్రజలకు డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్న టేకులపల్లి సీఐ .బత్తుల సత్యనారాయణ, ఎస్సై. ఆలకుంట రాజేందర్ లు గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా, గంజాయితో పాటు ,ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజలకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు గానీ, వ్యక్తుల సమాచారం గానీ తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, 100 నంబర్‌కు డయల్ చేసి తెలియజేయాలన్నారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

దమ్మపేట,సూర్య (మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని నాగుపల్లి హైస్కూల్ లో విద్యార్థులకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా దమ్మపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా గంజాయి వంటి మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాలు, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు పట్ల ఆసక్తిని కనపరచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైసాయి కిషోర్ రెడ్డి, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.



# విజిలెన్స్ నిత్య జీవితంలో భాగంగా కావాలి

**-ప్రతి అంశాన్ని మానవీయ కోణంలో చూడాలి**
**-శతాబ్దాలుగా నీతి, నిజాయతీల ఆవశ్యకత భారతీయ ఆత్మలో మమేకమై ఉంది**
**-సాంకేతికత వినియోగంతో పారదర్శకత, సులభతర సేవలు**
**-దోషులను పట్టుకోవడమే కాదు.. తప్పులను ముందుగానే నివారించడమే నిజమైన విజిలెన్స్**
**-సింగరేణి లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో విజిలెన్స్ డీజీ శిఖా గోయల్**





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి, నిజాయతీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ పేర్కొన్నారు. భారతీయ ఇతిహాసాలతోపాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య, ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండా అన్ని రోజులు కూడా నిబద్ధతతో పనిచేయాలన్నారు. నీతి, నిజాయతీ, పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని, పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ అంశాన్ని మానవీయ కోణంతో చూడాలన్నారు. నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో, తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీ శ్రీధరన్ నిరూపించారని, సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీర విప్లవాన్ని సృష్టించిన కురియన్ల కూడా నైతిక విలువలకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ఇలా ఎందరో వ్యక్తులు నిజాయతీతో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని తెలిపారు. అదే సమయంలో నిజాయతీగా ఉంటూ పనులు చేయకపోవడం కూడా నేరమే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం, నేరస్థులను పట్టుకోవడం కాదని, నేరం జరగకుండా, ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నిజాయతీగా పనిచేసిన వారి గొప్పతనం గురించి సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, ఆత్మ సంతృప్తి కోసం అంతరాత్మను వంచించుకోకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ.. సింగరేణి 136 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విజయాలను, సింగరేణి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చేపడుతున్న విస్తరణ ప్రణాళికలను, సింగరేణిలో మహిళా సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం శిఖా గోయల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు,గౌతమ్ పొట్రు, తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ విద్యాసంస్థల బంద్ విజయవంతం

**-పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి**
**-ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యి అభిమన్యు**




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యి అభిమన్యు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని, సర్టిఫికెట్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసి వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఫీజులు అడిగితే విజిలెన్స్ దాడులు చేస్తామని, బెదిరింపులు చేయటం దుర్మార్గపు చర్య అని, ఎస్ఎఫ్ఐ వ్యతిరేకిస్తుందన్నారు. రియంబర్స్మెంట్ అడిగితే విజిలెన్స్ దాడులు చేయడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య భావిస్తున్నామని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రైవేట్ విద్యా సంస్థలపై విజిలెన్స్ దాడులు చేయడం దుర్మార్గమైన పరిస్థితి మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో చూస్తున్నామన్నారు. విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, లేని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయటానికి సిద్ధపడుతుందని హెచ్చరించారు.

## నిషేధిత గంజాయి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నిషేదిత గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోరాదని స్థానిక ఎస్సై సోమేశ్వర్ అన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు చైతన్యం డ్రగ్స్ యుద్ధం పై పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతు దాన్ని సాధనకై నిరంతరం కృషి చేయాలని కోరారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

-పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా కార్తీకమాసోత్సవం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో కార్తీకమాసం సందర్భంగా నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి పంచామృతములతో అభిషేకములు, లక్ష బిల్వార్చన అనంతరం హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

